ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 03 సంచిక -131 పేజీలు - 8 వెల - 03/- శుక్రవారం 28 ఆగస్టు 2026

## రాజధాని గ్రామాల్లో భారీగా
# మౌలిక వసతులు



- రాజధాని గ్రామాల్లో1437 కోట్ల రూ.లతో మౌలిక సదుపాయాల కల్పన
- లైబ్రరీ,ఆడిటోరియం,హెచ్ఆర్ భవనాల నిర్మాణానికి రూ.596 కోట్లు
- మంగళగిరి పట్టణానికి రోజుకు 30 ఎంఎల్డీ త్రాగునీరు సరఫరా
- రాజధాని గ్రామాలకు సైతం ఇకపై రోజుకు 135 లీటర్లు త్రాగునీరు సరఫరా
- ఇన్నర్ రింగ్ రోడ్,రైల్వే లైన్ల నుండి రాజధాని వరకు గల భూమి ల్యాండ్ పూలింగ్ కు అనుమతి
- రాజధాని ప్రాంతంలోని గ్రామాలన్నిటిలో ఇక అన్నిబీటీ రోడ్లే
- రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖామాత్యులు పొంగూరు నారాయణ



**అమరావతి,ఆగస్టు 27( రిపబ్లిక్ న్యూస్) :**
రాజధాని గ్రామాల్లో రూ. 1437 కోట్లతో వివిధ మౌలిక సదుపాయాల కల్పనకు సిఆర్డిఏ అథారిటీ ఆమోదం తెలిపిందని రాష్ట్ర పురపాలక,పట్టణాభివృద్ధి శాఖామాత్యులు పొంగూరు నారాయణ చెప్పారు. గురువారం ఎపి సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన 65వ సీఆర్డీఏ అథారిటీ సమావేశ వివరాలను ఆయన సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజధాని ప్రాంతంలోని శాఖమూరులో రూ. 596 కోట్లతో సెంట్రలైజ్డ్ పబ్లిక్ లైబ్రరీ,ఆడిటోరియం,హ్యూమన్ రిసోర్స్ భవనాలు నిర్మాణానికి సీఆర్డీఏ అథారిటీ అనుమతి ఇచ్చిందని తెలిపారు. ముఖ్యంగా రాజధాని పరిధిలోని 29 గ్రామాల్లో క్రిటికల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లో భాగంగా రహదారులు,అండర్ గ్రౌండ్ డ్రేనేజీలు,మంచినీటి

మిగతా 2లో.

## నేపాల్ వరదవిషాదం
# 300 మంది భారతీయుల గల్లంతు

- విషాదంలో 175కు పెరిగిన మృతుల సంఖ్య
- సహాయక చర్యలకు అనుమతి కోరిన జగ్గీవాసుదేవ్



**ఖాట్మండ్,ఆగస్టు 27( రిపబ్లిక్ న్యూస్) :**
నేపాల్ ప్రకృతి విలయంలో గల్లంతైనవారి సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ఈ జలప్రళయంలో 300 మంది వరకు భారతీయులు కొట్టుకుపోయినట్లు నేపాల్ విదేశాంగ శాఖ మంత్రి శిశిర్ ఖనాల్ గురువారం వెల్లడించారు. ఈ విషాదంలో మృతుల సంఖ్య 175కు పెరిగింది.నేపాల్ లోని విపత్తు నిర్వహణ సంస్థ ప్రకటన ప్రకారం.. ఈ ఆకస్మిక వరదల కారణంగా 826 మంది ఆచూకీ గల్లంతయ్యింది.

మిగతా 2లో.



2లో.

# నో మైనింగ్ జోన్

**అనకాపల్లి పంచధారల కొండలపై ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం:**

- మైనింగ్ వల్ల పంచధారల కొండకు ముప్పు వాటిల్లుతోందంటూ పెద్ద ఎత్తున అభ్యంతరాలు
- పురాతన క్షేత్రమైన శ్రీ ఉమా ధర్మలింగేశ్వర స్వామి దేవాలయం దెబ్బతింటుందని ఆందోళన
- ఆ ప్రాంతంలో తవ్వకాలు జరపకుండా నిషేధం విధించిన ప్రభుత్వం

## పచ్చని ఆంధ్రప్రదేశ్ కోసం
# ప్రగతి ప్రణాళిక

- 50 శాతం గ్రీన్ కవర్ కార్యక్రమాలను ఒకే వేదికపైకి తెచ్చేందుకు ఏపీ గ్రీన్
- ఉప ముఖ్యమంత్రి పవన్ పర్యవేక్షణలో గ్రీన్ కవర్ కార్యక్రమాల సమన్వయం
- రాష్ట్ర స్థాయి పాలక మండలి ఛైర్మన్ గా ఉప ముఖ్యమంత్రి
- ఏపీ గ్రీన్ ఛైర్మన్ అధ్యక్షతన కార్యనిర్వాహక కమిటీ విధులు
- జిల్లా స్థాయిలో కలెక్టర్ అధ్యక్షతన కార్యక్రమాల సమన్వయం




**అమరావతి, ఆగస్టు 27( రిపబ్లిక్ న్యూస్) :**
ప్రకృతి ఆధారిత జీవనోపాధి, గ్రామీణ ఉపాధి అవకాశాల సృష్టిప్రకృతి ఒడిలో రాష్ట్ర ప్రగతి ప్రయాణం సాగాలి. అది పర్యావరణ సమతుల్యతను కాపాడుతూ, వాతావరణ మార్పుల ప్రభావం నుంచి రాష్ట్రాన్ని రక్షించాలి. ఉన్న అడవులను కాపాడుకుంటూ, కొత్త అడవులను సృష్టించాలి. ప్రతి గ్రామాన్ని పచ్చదనపు ఛత్రం

మిగతా 2లో.

## ఖేలో ఇండియా
# సంవాద్

- దేశాభివృద్ధిలో యువత, క్రీడాశక్తి ఎంతో ముఖ్యం
- క్రీడాకారులకు ప్రధాని మోడీ శుభాకాంక్షలు



**న్యూఢిల్లీ,ఆగస్టు 27( రిపబ్లిక్ న్యూస్) :**
దేశ యువత, క్రీడాకారులకు ప్రధాని నరేంద్ర మోదీ జాతీయ క్రీడా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గురువారంనిర్వహించిన ఖేలో ఇండియా సంవాద్ కార్యక్రమంలో ఆయన వర్చువల్‌గా పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న యువ అ÷-లథెట్స్‌తో ప్రధాని మోదీ వర్చువల్‌గా సంభాషించారు. అనంతరం యువతను ఉద్దేశించి ప్రసంగించారు. క్రీడలంటే కేవలం మెడల్స్ కాదని.. యువతలో ఉన్న చైతన్యాన్ని మేల్కొలిపే

మిగతా 2లో.

# మంగళగిరిలో మోడల్ రైతు బజార్
## 5.9 ఎకరాల్లో రూ.18 కోట్లతో ఏర్పాటు



**గుంటూరు, ఆగస్టు 27( రిపబ్లిక్ న్యూస్) :**
మంగళగిరిలో మోడల్ రైతు బజార్ నిర్మాణానికి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేశారు. అరబిందో ఫార్మా ట్రస్ట్ రూ. 18 కోట్ల సీఎస్ఆర్ నిధులతో నిడమర్రు రైల్వే గేట్ దగ్గర రైతు బజార్‌ను ఏర్పాటు చేస్తోంది. మొత్తం 5 ఎకరాల 90 సెంట్ల విస్తీర్ణంలో అత్యాధునిక హంగులతో రిటైల్, హోల్‌సేల్ కూరగాయలు, పండ్ల కోసం దీనిని ఏర్పాటు చేస్తున్నారు. ఈ మోడల్ రైతు బజార్‌లో 102 కూరగాయల స్టాళ్లు.. పండ్లు, పూల విక్రయాలకు 54 స్టాళ్లు.. ఇతర వస్తువుల కోసం మరో 60 షాపులు ఏర్పాటుకానున్నాయి.

## మరో 25 ఏళ్లపాటు ఇలాగే కొనసాగాలి

- యధావిధిగా లోక్‌సభ నియోజకవర్గాలు
- ప్రస్తుత సీట్లకు అనుగుణంగా 33శాతం మహిళా రిజర్వేషన్లు
- ప్రధాని మోడీకి కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే లేఖ
- తక్షణం అఖిలపక్షం ఏర్పాటు చేసి చర్చించాలని డిమాండ్



**న్యూఢిల్లీ,ఆగస్టు 27( రిపబ్లిక్ న్యూస్) :**
లోక్‌సభ నియోజకవర్గాలను యధావిధిగా కొనసాగిస్తూ, మహిళా రిజర్వేషన్లను అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. అలాగే డిలిమిటేషన్‌పై వెంటనే అఖిలపక్షం ఏర్పాటు చేసి, మీరు ఏమనుకుంటున్నారో చర్చించాలని కూడా అన్నారు.

మిగతా 2లో.

# హరీశ్ రావు అరెస్ట్
## హన్మకొండలో బిఆర్ఎస్ ధర్న

- హరీష్ రావు అరెస్ట్‌తో పోలీస్ స్టేషన్ ముందు బైఠాయింపు



**వరంగల్,ఆఆగస్టు 27( రిపబ్లిక్ న్యూస్) :**
బీఆర్ఎస్ ఎల్పీఉప నేత తన్నీరు హరీష్ రావును హనుమకొండ సుబేదారి లో పోలీసులు అరెస్ట్ చేశారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ప్రభుత్వ ఉద్యోగులకు హరీష్ రావు మద్దతు తెలిపారు. అక్కడి నుంచి వరంగల్ ఎంజీఎం సమీపం లోని పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థుల ఆందోళనకు వెళుతున్నారనే సమాచారంతో పోలీసులు అక్కడికి చేరుకున్నారు. ఉద్యోగుల ధర్నాకు సంఘీభావం తెలిపిన తర్వాత హరీష్ రావును అరెస్ట్ చేసే ప్రయత్నం చేయగా, బీఆర్ఎస్ నేతలు,

మిగతా 2లో.

# దూసుకొచ్చిన మృత్యువు

- పల్నాడు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం
- ఆటోను ఢీకొన్న ట్రావెల్స్ బస్సు
- ఏడుగురు మృతి...కొందరికి తీవ్ర గాయాలు
- దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సిఎం చంద్రబాబు, మంత్రులు
- తోణ సహాయక చర్యలకు అధికారులకు ఆదేశాలు



**పల్నాడు,ఆగస్టు 27( రిపబ్లిక్ న్యూస్) :**
పల్నాడు జిల్లాలో గురువారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. చిలకలూరిపేట అడ్డరోడ్డు సెంటర్ వద్ద ఆటోను ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న ఏడుగురు అక్కడికక్కడే మృతిచెందగా.. మరో 10 మందికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. దీంతో వారిని గుంటూరు జీజీహెచ్‌కు తరలించారు.

మిగతా 2లో.

# 300 మంది భారతీయుల గల్లంతు

**మొదటిపేజీ తరువాయి**



వారిలో 85 మంది భద్రతా సిబ్బంది కాగా.. 162 మంది వివిధ హైడ్రోపవర్ కేంద్రాల్లో పనిచేస్తోన్న ఉద్యోగులు ఉన్నారు. 579 పర్యాటకులు ఉన్నారని ఆ సంస్థ పేర్కొంది. వేలమంది నిరాశ్రయులయ్యారు. ఈ భారీ విపత్తు తీవ్రతను అంచనా వేస్తున్నాం అని ఖనాల్ పేర్కొన్నారు. అటు టిబెట్ వైపు 588 మంది గల్లంతయ్యారు. వారిలో 260 మంది విదేశీయులే. హిమాలయాల్లో కరిగిన మంచు జలవనరుల్లో నీటి మట్టాలను పెంచుతుందని, ఇప్పుడు మనందరం చూసింది అదేనని నేపాల్ మంత్రి అన్నారు. ఈ వరద మరింత దిగువకు ప్రవహించి ఉంటే.. భారత రాష్ట్రాలపైనా ప్రభావం పడేదని తెలిపారు. గతంలోనూ ఇలా జరిగిన సందర్భాలున్నాయని గుర్తుచేశారు. భారత్, చైనా, నేపాల్, భూటాన్ పర్యావరణపరంగా అనుసంధానమై ఉన్నాయని, ఈ దేశాలు తమ విభేదాలను పక్కనపెట్టి కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. మంచు చరియలు విరగడంతో టిబెట్ వైపు సంభవించిన వరద గురించి చైనాకు ముందే తెలిసినా నేపాల్‌ను అప్రమత్తం చేయలేదని తీవ్ర ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో మంత్రి స్పందన వచ్చింది. ఈ వరదల్లో ఈశా ఫౌండేషన్‌కు చెందిన దాదాపు 80 మంది గల్లంతైన సంగతి తెలిసిందే. దీనిపై సద్గురు జగ్గీ వాసుదేవ్ స్పందించారు. సహాయక చర్యల్లో సహకరించేందుకు తనతోపాటు మరికొంతమంది వాలంటీర్లను అనుమతించాలని చైనా అధికారులను కోరారు. ప్రకృతి విపత్తుతో అల్లకల్లోమైన హిమాలయ దేశానికి భారత్ ఆపన్న హస్తం అందించింది. రెండు విమానాల్లో 47.5 టన్నుల సహాయక సామగ్రితో పాటు రెస్క్యూ బృందాలను ఖాట్మాండూకు పంపింది.

# ఖేలో ఇండియా సంవాద్

**మొదటిపేజీ తరువాయి**

సాధనాలనీ మోదీ చెప్పుకొచ్చారు. ఆటలు యువశక్తిని వెలికితీస్తాయన్నారు. దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోవడానికి యువశక్తితో పాటు క్రీడాశక్తి కూడా ఎంతో అవసరమని మోదీ పేర్కొన్నారు. భారత్ ఒలింపిక్స్‌లో తగిన ప్రాతినిథ్యం వహించట్లేదని ప్రధాని విచారం వ్యక్తం చేశారు. దేశం క్రీడలపై ఎక్కువగా ఆసక్తి చూపడంలేదన్నారు. 2012లో ఒలింపిక్స్‌లో పాల్గొన్న భారత్.. 12 ఆటల్లో మాత్రమే మెడల్స్ సాధించిందని తెలిపారు. సర్ఫింగ్ వంటి ఆటల్లో మన క్రీడాకారులు ఎందుకు పాల్గొనడం లేదని ప్రశ్నించారు. దేశంలో ప్రతిభకు లోటు లేదని, మట్టిలో మాణిక్యాలను వెలికితీసేందుకే ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని తలపెట్టిందని తెలిపారు. ముఖ్యంగా 5 నుంచి 15 ఏళ్ల వారిలో టాలెంట్‌ను గుర్తించి ప్రోత్సహించాలన్నారు. వచ్చే ఒలింపిక్స్‌లో భారత్ చెప్పుకోదగ్గ స్థాయిలో పథకాలను సాధించాలని ఆయన కోరారు. ఇందుకోసం ప్రభుత్వం.. క్రీడాకారులు, అలథెట్లకు సహాయ సహకారాలు అందిస్తుందని ప్రధాని హామి ఇచ్చారు. డిసెంబర్‌లో జరిగే 'ఖేలో ఇండియా యూత్ గేమ్స్'కు తెలంగాణ ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ సందర్భంగా హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, మహబూబ్‌నగర్ జిల్లాలో ఈ పోటీలను నిర్వహించనున్నారు.

# నో మైనింగ్ జోన్

## అనకాపల్లి పంచధారల కొండలపై ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం:

**ఆగస్టు 27( రిపబ్లిక్ న్యూస్) :**
పర్యావరణ పరిరక్షణ, చారిత్రక సంపద రక్షణే ధ్యేయంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక చారిత్రాత్మక నిర్ణయాన్ని తీసుకుంది. అనకాపల్లి జిల్లాలోని ఆధ్యాత్మిక, చారిత్రక ప్రాధాన్యత కలిగిన పంచధారల కొండల ప్రాంతాన్ని అధికారికంగా 'నో మైనింగ్ జోన్'గా ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఈ కొండల పరిసరాల్లో ఎలాంటి తవ్వకాలు, క్వారీ పనులకు ఆస్కారం లేకుండా పూర్తి నిషేధం అమలులోకి వచ్చింది. ఈ ప్రాంతంలో మైనింగ్ తవ్వకాల వల్ల జీవవైవిధ్యంతో పాటు ప్రసిద్ధ పురాతన క్షేత్రమైన శ్రీ ఉమా ధర్మలింగేశ్వర స్వామి దేవాలయానికి, అక్కడి సహజ సిద్ధమైన పుణ్యతీర్థ జలధారలకు తీవ్ర ముప్పు వాటిల్లుతోందని స్థానిక ప్రజలు, పర్యావరణవేత్తల నుంచి పెద్ద ఎత్తున అభ్యంతరాలు, ఫిర్యాదులు వెల్లువెత్తాయి. దీనిపై ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రత్యేక విచారణకు ఆదేశించింది. తవ్వకాల వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతినడమే కాకుండా చారిత్రక కట్టడాలకు హాని జరుగుతోందని నిర్ధారించిన అధికారులు మైనింగ్ పనులను అడ్డుకున్నారు. ప్రకృతి వనరులను కాపాడడంలో భాగంగా ఆ ప్రాంతంలో గతంలో మంజూరు చేసిన సుమారు 2.153 హెక్టార్ల క్వారీ లీజు అనుమతులను ప్రభుత్వం తక్షణమే రద్దు చేసింది. కొండల సహజ రూపురేఖలు, జీవవైవిధ్యం దెబ్బతినకుండా ఉండేందుకు ప్రభుత్వం తీసుకున్న ఈ సంచలన నిర్ణయం పట్ల స్థానిక భక్తులు, పర్యావరణ ప్రేమికులు తీవ్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మరో 25 ఏళ్లపాటు ఇలాగే కొనసాగాలి

**మొదటిపేజీ తరువాయి**

నియోజకవర్గాల పునర్విభజనపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు. ప్రస్తుత లోక్‌సభ స్థానాల సంఖ్య 543 మరో 25 ఏళ్లపాటు ఇలాగే ఉండాలని పేర్కొన్నారు. పార్లమెంట్‌లో డీలిమిటేషన్‌కు సంబంధించిన సవరించిన బిల్లును మళ్లీ ప్రవేశపెట్టనున్నారనే వార్తల నేపథ్యంలో కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు. రాష్ట్రాల వారీగా ఉన్న లోక్‌సభ స్థానాల్లోనూ ఎలాంటి మార్పులు చేయొద్దని సూచించారు. డీలిమిటేషన్ దేశ రాజకీయాలపై తీవ్ర ప్రభావం చూపే అత్యంత కీలకమైన విషయమని తెలిపారు. దీనిపై నిర్ణయం తీసుకునే ముందు అన్ని రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రాల అభిప్రాయాలకూ ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. 2029 లోక్‌సభ ఎన్నికల నుంచే మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ఖర్గే డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్ చట్టాన్ని వెంటనే అమల్లోకి తెచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. జనాభా నియంత్రణకు కృషి చేసిన రాష్ట్రాలకు అన్యాయం జరగకుండా రాజ్యాంగపరమైన రక్షణ కల్పించాలని పేర్కొన్నారు. డీలిమిటేషన్‌పై ఏకపక్ష నిర్ణయాలు తీసుకోకుండా విస్తృత రాజకీయ సంప్రదింపులు జరపాలన్నారు. డీలిమిటేషన్ ప్రతిపాదనలపై చర్చించేందుకు సర్వపక్ష సమావేశం నిర్వహించాలని, రాజకీయ పార్టీలు ప్రతిపాదనలను సమగ్రంగా పరిశీలించేందుకు తగిన సమయం ఇవ్వాలని ఆయన కోరారు. రాజ్యాంగ (131వ సవరణ) బిల్లు, 2026 ఏప్రిల్ 17వ తేదీన లోక్‌సభలో అవసరమైన మూడింట రెండొంతుల మెజారిటీని సాధించలేక పోయిందని పేర్కొన్నారు. అటువంటి విధానాన్ని మళ్లీ పునరావృతం చేయవద్దని కోరారు. 2029 లోక్‌సభ ఎన్నికల నుంచే మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని స్పష్టం చేశారు. ప్రస్తుతమున్న 543 లోక్‌సభ స్థానాల సంఖ్యను పెంచే ఎలాంటి నిర్ణయానికైనా కాంగ్రెస్, విపక్ష కూటమి మద్దతు ఇవ్వబోదని ఖర్గే తేల్చి చెప్పారు. లోక్‌సభ స్థానాలను పెంచేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందని, ఇది కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమేనని ఆరోపించారు. మహిళలకు చట్టసభల్లో కల్పించే 33 శాతం రిజర్వేషన్లను డీలిమిటేషన్ పక్రియతో ముడిపెట్టడాన్ని ఖర్గే తప్పుపట్టారు. ఈ అంశంపై తాను గతంలో జులై 16న కూడా లేఖ రాశానని, కానీ ప్రభుత్వం నుంచి ఎలాంటి సానుకూల స్పందన రాకపోవడంతో తాజా పరిణామాల నేపథ్యంలో మోదీకి మళ్లీ లేఖ రాయాల్సి వచ్చిందని ఖర్గే పేర్కొన్నారు.

# హరీశ్ రావు అరెస్ట్

**మొదటిపేజీ తరువాయి**

కార్యకర్తలు అడ్డుకోవడంతో ఉద్రిక్త త వాతావరణం నెలకొంది. హరీష్ రావును సమీపంలోని సుబేదారి పోలీసు స్టేషన్ కు కాలినడకన తీసుకెళ్లారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు సుబేదారి పీఎస్ కు తరలివచ్చి స్టేషన్ ముందు బైఠాయించి ధర్నా చేశారు. అలాగే జిల్లాలో బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. జిల్లాలో జీవో 97 రద్దు చేయాలని నిరసనలు తెలుపుతున్న పాలిటెక్నిక్ విద్యార్థులకు సంఘీభావం తెలిపేందుకు మాజీ మంత్రి హరీశ్ రావు వస్తున్న నేపథ్యంలో వరంగల్ పాలిటెక్నిక్ కళాశాల దగ్గర పోలీసులు భారీగా మోహరించారు. కళాశాలకు వచ్చే విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే లోపలికి పంపించారు. అలాగే వరంగల్, హనుమకొండలో విద్యార్థి నాయకులను అరెస్టు చేశారు. ఇప్పటికే ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ వినయ్ భాస్కర్‌ను హౌస్ అరెస్ట్ చేశారు. పాలిటెక్నిక్ కళాశాలకు వచ్చిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏనుగుల రాకేష్ రెడ్డిని అడ్డుకుని అక్కడి నుంచి పంపించారు.

# దూసుకొచ్చిన మృత్యువు

**మొదటిపేజీ తరువాయి**

మృతులను బొంతా బాబు, బొంతా మణెమ్మ, సంపూర్ణమ్మ, లక్ష్మమ్మ, గంగమ్మ, మరియమ్మ, చౌటుపల్లి సువార్తగా గుర్తించారు. కాగా, బాధితులంతా చిలకలూరిపేట మండలం వేలూరు గ్రామస్థులుగా పోలీసులు తెలిపారు. వీరంతా ప్రకాశం జిల్లా కొండమంజులూరులో జరిగిన పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. స్థానికుల సమాచారంతో పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాద ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి గల కారణాలు, బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంపై పోలీసుల విచారణ కొనసాగుతోంది.

రోడ్డు ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రులు నారా లోకేశ్, వంగలపూడి అనిత, సత్య కుమార్ స్పందించారు. రోడ్డు ప్రమాదంలో ఏడుగురు మృతి చెందడం, పలువురు గాయపడటంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు పల్నాడు జిల్లా అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. విజయవాడ నుంచి తిరుపతి వెళ్తున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సు.. ఆటోను ఢీకొని ఏడుగురు మృతి చెందడం, పలువురు తీవ్రంగా గాయపడటంపై సీఎం విచారం వ్యక్తం చేశారు. ఈ మేరకు అధికారులకు ఫోన్ చేసి ప్రమాదం గురించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మృతి చెందిన వారు చిలకలూరిపేట మండలం వేలూరు గ్రామస్థులుగా అధికారులు వివరించారు. తీవ్రంగా గాయపడిన వారిని గుంటూరు జీజీహెచ్‌కు తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. 'పల్నాడు జిల్లా చిలకలూరిపేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏడుగురు మృతి చెందడం తీవ్ర



దిగ్భ్రాం÷-రతికి గురి చేసింది. ఒకే ఊరికి చెందిన వారు పుట్టినరోజు వేడుకలకు వెళ్లొస్తూ ప్రాణాలు కోల్పోవడం కలచివేసింది. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించాం. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుంది. మృతుల కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను' అని లోకేశ్ పేర్కొన్నారు. చిలకలూరిపేట రోడ్డు ప్రమాదంపై హోంమంత్రి వంగలపూడి అనిత దిగ్భ్రాంరతి వ్యక్తం చేశారు. ప్రమాదం గురించి తెలిసిన వెంటనే పల్నాడు జిల్లా అదనపు ఎస్పీకి ఫోన్ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని, వారి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులు, బస్సు వేగం, డ్రైవింగ్ నిర్లక్ష్యం సహా అన్ని కోణాల్లో విచారణ చేయాలన్నారు. బాధిత కుటుంబాలకు అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ప్రైవేటు ట్రావెల్స్ వాహనాల రోడ్డు భద్రతా నిబంధనల అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు హోంమంత్రి అనిత ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ ఘటనపై వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కూడా స్పందించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని గుంటూరు జీజీహెచ్ సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. రోడ్డు ప్రమాదంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రమాదంలో ఏడుగురు మృతి చెందడంపై ఉప ముఖ్యమంత్రి దిగ్భ్రాంతి చెందారు. అధికారుల నుంచి ప్రమాద వివరాలను తెలుసుకున్నారు.



క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశాలు జారీ చేశారు. మృతుల కుటుంబాలను కూటమి ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ప్రైవేట్ బస్సులపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రైవేట్ బస్సుల తనిఖీలు ముమ్మరం చేయాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సూచించారు. ప్రమాదంపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తీవ్ర దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో ఏడుగురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని పేర్కొంటూ.. మృతుల కుటుంబాలకు పల్లా ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రమాదంలో గాయపడిన వారికి ఎలాంటి జాప్యం లేకుండా మెరుగైన వైద్య సేవలు అందేలా అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. మృతుల కుటుంబాలకు, గాయపడిన వారికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రైవేటు బస్సుల ఫిట్‌నెస్, ప్రయాణికుల భద్రతా ప్రమాణాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రమాదంలో మృతి చెందిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని పల్లా శ్రీనివాసరావు ఆకాంక్షించారు. చిలకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో రోడ్డు ప్రమాద మృతదేహాలను ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సందర్శించారు. ప్రమాద ఘటనపై పోలీసులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే ఓదార్చారు. చిలకలూరిపేట పట్టణంలో ఇంత పెద్ద ప్రమాదం ఎప్పుడు జరగలేదని.. ప్రమాదంలో ఏడుగురు చనిపోవడం తనను కలచి వేసిందన్నారు.

# పచ్చని ఆంధ్రప్రదేశ్ కోసం ప్రగతి ప్రణాళిక

**మొదటిపేజీ తరువాయి**

కిందకు చేర్చాలి. చెట్లను కాపాడుకుంటూ, ఆ చెట్ల నుంచి వచ్చే ఫలసాయం ద్వారా ఉపాధి అవకాశాలను పెంపొందించుకుంటూ, గ్రామాల్లో ప్రకృతి ఆధారిత జీవనోపాధి లక్ష్యాలు సాధించాలన్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ ఆలోచనల నుంచి ఆంధ్రప్రదేశ్ సొసైటీ ఫర్ గ్రీనింగ్ అండ్ రీఫారెస్టేషన్ ఫర్ ఎకలాజికల్ ఎన్‌రిచ్‌మెంట్ (ఏపీ గ్రీన్) రూపుదిద్దుకొంది. భవిష్యత్ తరాల కోసం పచ్చని, స్వచ్ఛమైన పర్యావరణ వ్యవస్థను నిర్మించేందుకు చేపడుతున్న 50 శాతం గ్రీన్ కవర్ కార్యక్రమాలన్నింటినీ ఒకే వేదికపైకి తీసుకురావడం కోసం అడుగులుపడ్డాయి. స్వయం ప్రతిపత్తి కలిగిన ఈ సంస్థ ఎలాంటి లాభాపేక్ష లేకుండా విధులు నిర్వహిస్తూ, అటవీ, వ్యవసాయ, ఉద్యానవన, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, విద్య, పరిశ్రమలు, జలవనరులు, పట్టణ స్థానిక సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, సీఎస్ఆర్ సంస్థలు, ప్రజల భాగస్వామ్యంతో రాష్ట్రవ్యాప్తంగా పచ్చదనాన్ని పెంపొందించే కార్యక్రమాన్ని పవన్ సూచనల మేరకు ముందుకు తీసుకువెళ్తుంది. ప్రధాన లక్ష్యం: 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ భౌగోళిక విస్తీర్ణంలో అడవులు, పచ్చదనపు విస్తీర్ణాన్ని 50 శాతానికి పెంపొందించడం. ప్రస్తుతం రాష్ట్ర భూభాగంలో 37.42 లక్షల హెక్టార్లలో నోటిఫైడ్ అటవీ ప్రాంతం ఉంది. ఇది రాష్ట్ర భౌగోళిక విస్తీర్ణంలో కేవలం 22.96 శాతం. 50 శాతం గ్రీన్ కవర్ లక్ష్యాల్లో భాగంగా భావి తరాలను వాతావరణ మార్పుల ప్రభావాల నుంచి కాపాడేందుకు ఉప ముఖ్యమంత్రివర్యులు రూపొందించిన కార్యాచరణ ప్రణాళికలను నిరంతరాయంగా అమలు పరుస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా ఫార్మ్ ఫారెస్ట్రీ, అగ్రో ఫారెస్ట్రీ, అవెన్యూ ప్లాంటేషన్లు, కాలువ గట్లు, షెల్టర్ బెల్ట్‌లు, పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో విస్తృత స్థాయిలో మొక్కల పెంపకాన్ని సంస్థ ద్వారా చేపడతారు. ముఖ్యంగా పచ్చదనం క్షీణించిన భూములు, మైనింగ్ ప్రభావిత ప్రాంతాలు, బంజరు భూములు, ఇతర ఎకో సెన్సిటివ్ జోన్ల పునరుద్ధరణకు ఈ కార్యచరణలో ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ఈ మొత్తం కార్యక్రమాల్లో ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతోపాటు రైతులు, స్వయం సహాయక సంఘాలు, విద్యా సంస్థలను అనుసంధానిస్తూ, నాణ్యమైన మొక్కల ఉత్పత్తి, పంపిణీ కోసం రాష్ట్రవ్యాప్తంగా నర్సరీ నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేస్తారు. గ్రామీణ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాలన్న భేదం లేకుండా 50 శాతం గ్రీన్ కవర్ లక్ష్య సాధనలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడం, చెట్ల ఆధారిత జీవనోపాధి అవకాశాలను ప్రోత్సహించడం, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి సృష్టించడం, వాతావరణ మార్పులకు అనుగుణమైన జాతుల ఎంపిక, పెంపకం, తద్వారా శాస్త్రీయ పద్ధతులతో పర్యావరణ పునరుద్ధరణ చేపట్టడం అనే ప్రధాన లక్ష్యాలను ంఖ-ఉఖీఇఇౌ అత్యంత నిబద్ధతతో ముందుకు తీసుకువెళ్తుంది. కార్యక్రమాల అమలుకు రాష్ట్ర ప్రభుత్వ గ్రాంట్లు, కేంద్ర ప్రభుత్వ పథకాలు, నాబార్డ్, సీఎస్ఆర్ నిధులు, కార్బన్ ఫైనాన్స్, కార్బన్ క్రెడిట్లు, గ్రీన్ బాండ్లు, డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్, ఎకో-టూరిజం వంటి వివిధ వనరుల ద్వారా నిధులను సమీకరించనున్నారు. పవన్ కళ్యాణ్ నాయకత్వంలో-ఛైర్మన్, ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు ఆధ్వర్యంలో నిధుల వినియోగం, పచ్చదనం పెంపొందించే అంశంలో అత్యంత పారదర్శకత, జవాబుదారీతనంతో కూడిన ప్రత్యేక వ్యవస్థలను ఏర్పాటు చేసి, మిషన్ మోడ్‌లో కార్యక్రమాన్ని అమలు చేయనున్నారు. గ్రీన్ కవర్ కార్యక్రమాల రాష్ట్ర స్థాయి సమన్వయం, పర్యవేక్షణ చేపడుతుంది. జిల్లా స్థాయిలో డిస్ట్రిక్ట్ గ్రీన్ డెవలప్‌మెంట్ ఏజెన్సీలు , మండల స్థాయిలో ఎంజీఐసి ద్వారా కార్యక్రమాలు అమలు చేస్తారు. ప్రతి అడుగులో ప్రజల భాగస్వామ్యంతో ముందుకు వెళ్లనున్నారు. 50 శాతం గ్రీన్ కవర్ లక్ష్యాల్లో భాగంగా 2030 నాటికి 33 శాతం పచ్చదనం పెంపొందించాలని నిర్ణయించారు. ఆరు నెలలు, మూడు నెలలు, నెలవారీ లక్ష్యాలను నిర్దేశించి కార్యకలాపాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించనున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విజన్‌కు అనుగుణంగా 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా 50 శాతం గ్రీన్ కవర్ సాధించే లక్ష్యంతో చేపట్టిన ఈ మహా యజ్ఞంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని పరిపాలనా కార్యకలాపాలు మొదలవుతున్న వేళ పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు.

# రాజధాని గ్రామాల్లో భారీగా మౌలిక వసతులు

**మొదటిపేజీ తరువాయి**

పైపులు,వీధి దీపాల ఏర్పాటుకు 1437 కోట్ల రూ.లకు అనుమతి ఇచ్చిందని వివరించారు.ఇప్పటి వరకు ఆయా గ్రామాల్లో రోజుకు ఒక్కొక్కరికి 40 లీటర్లు నీరు అందిస్తుండగా లెక్కల ప్రకారం ఒక్కో వ్యక్తికి 135 లీటర్లు అందించాల్సి ఉందన్నారు.కావున ఆయా గ్రామాల్లో తాగునీటి సరఫరా పైపు లైన్లు కూడా పూర్తిగా మార్చే ప్రతిపాధనకు సిఆర్డీఏ అధారిటీ ఆమోందించిందని తెలిపారు.ఆయా గ్రామాల గుండా వెళ్తున్న ట్రంక్ రోడ్లకు ల్యాండ్ టూ ల్యాండ్ ఇవ్వడానికి సైతం ఈ నిధులు వినియోగిస్తామని ఇందుకై మరో రూ.533 కోట్లు మంజూరు ఆమోదం లభించిందని పేర్కొన్నారు.గతంలో ఈ 29 గ్రామాల్లో మౌలిక సౌకర్యాల నిమిత్తం విడుదల చేసిన రూ.904 కోట్లుతో కలిపి మొత్తం రూ.1437 కోట్లతో నూటికి నూరు శాతం మౌలిక సదుపాయాల కల్పన జరుగుతుందని మంత్రి నారాయణ వెల్లడించారు. రాజధాని ప్రాంతంలోని గ్రామాల్లోని లే అవుట్లలో రహదారులను గతంలో సీసీ రోడ్లు నిర్మించాలన్న ప్రతిపాదన ఉంది అయితే సీఆర్ఆర్ఐ న్యూఢిల్లీ,ఐఐటీ ఖరగ్ పూర్ ఆర్గనైజేషన్ లతో పరిశీలన చేయించగా 54 అడుగుల కంటే తక్కువ వెడల్పు ఉన్న రహదారులను సైతం సీసీ కాకుండా బీటీ రోడ్లుగా మర్చాలన్న అభిప్రాయం వ్యక్తం చేయడం జరిగిందని మంత్రి నారాయణ చెప్పారు.నిపుణుల సలహా మేరకు ఆయా రహదారులను సైతం బీటీ రోడ్లుగా నిర్మించడానికి సీఆర్డీఏ అథారిటీ సమ్మతి తెలిపిందన్నారు.మంగళగిరి పట్టణానికి ప్రస్తుతం రోజుకు 30 మిలియన్ లీటర్లు(ఎంఎల్డీ)ప్రతి కిలో లీటర్(కెఎల్డీ) రూ.10 చొప్పున ఇవ్వడానికి అనుమతి లభించిందని మంత్రి నారాయణ పేర్కొన్నారు.భవిష్యత్తులో 80 ఎంఎల్డి నీరు ఆపట్టణానికి అవసరం ఉంటుందని తెలిపారు.డిస్ట్రిక్ కూలింగ్ సిస్టమ్ కు డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్ రూపొందించడానికి నిర్ణయం తీసుకోవడం జరిగిందని అన్నారు.మిక్స్ డ్ యూజ్ క్రింద ప్రైవేట్ వారికి భూమి ఇవ్వడానికి పిచ్చికలపాలెంలో 7.9 ఎకరాలు,తుళ్లూరులో 5ఎకరాలు,మందడంలో 12.38 మరియు 6 ఎకరాలు, కూరగల్లులో 6 ఎకరాలు ఇలా మొత్తం 42 ఎకరాలు సీఆర్డీఏ గుర్తించడం జరిగిందని వాటికి ఆర్ఎఫ్పి పిలవడానికి అనుమతి లభించిందన్నారు. రాజధాని ప్రాంతంలో ఇప్పటికే నిబంధనల మేరకు కేటాయించిన భూమి కంటే ఎక్కువ కావాలని కోరుతున్నస్కూల్స్,హోటల్స్ తదితర సంస్థలకు ఎకరా ప్రాథమిక విలువ రూ.4.1 కోట్లు కంటే 250 శాతం ఎక్కువ అంటే సుమారు రూ. 10.25 కోట్లు చెల్లిస్తే వారికి ఆ భూమి అందించడానికి అనుమతి లభించిందన్నారు.రాజధానిలో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ ఫర్మేషన్ టెక్నాలజీ డిమ్డ్ యూనిర్సిటీ నిర్మాణానికి 8.5ఎకరాలు కేటాయించేందుకు సిఆర్డిఏ అథారిటీ అనుమతిచ్చిందని చెప్పారు.అమరావతి రాజధాని ప్రాంతంలో గ్రీన్ ఎనర్జీ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధికి ఐఓసీఎల్ తో ఎంవోయూ కుదుర్చుకోవడానికి సీఆర్డీఏకి అనుమతిస్తూ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. రాజధాని ప్రాంతంలో నిర్మించే ఇన్నర్ రింగ్ రోడ్, రైల్వే లైన్లు కంతేరు,తాడికొండ ప్రాంతాల గుండా వెళుతున్నాయని మంత్రి నారాయణ పేర్కొన్నారు.రాజధాని ప్రాంతం నుండి వాటి వరకు ఉండే భూములను ల్యాండ్ పూలింగ్ క్రింద తీసుకోవడానికి సీఆర్డీఏ అథారిటీ అనుమతి ఇచ్చిందన్నారు.రాజధాని ప్రాంతంలో కొత్తగా ల్యాండ్ పూలింగ్ చేసే భూముల రైతులకు మాత్రమే రుణమాఫీ వర్తిస్తుందన్నారు.అదీ 2026 జనవరి 6 కంటే ముందు వ్యవసాయ రుణాలు తీసుకున్నవారికి రూ.1లక్ష వరకు రుణమాఫీ అందుతుందని స్పష్టం చేశారు.

××××××××××××××

# విజయ తీరాలకు జయశ్రీ పయనం

## వైద్య విద్యలో జయశ్రీ ఘన విజయం -కందుకూరి జయశ్రీకి అభినందనల వెల్లువ

## ఈఎస్ఐ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్‌కు ప్రవేశం

**రిపబ్లిక్ ప్రత్యేక కథనం అనంతపురం**

తన చిన్ననాటి కలను సాకారం చేసుకోవాలనే లక్ష్యంతో అడుగులు వేసిన కందుకూరి జయశ్రీ.. పట్టుదల, కృషి, అంకితభావంతో మెడికల్ సీటు సాధించి సత్తా చాటుకున్నారు. చదువుపై పూర్తి ఏకాగ్రతతో పాటు లక్ష్యంపై స్పష్టమైన దృష్టితో ముందుకు సాగిన ఆమె.. ఎన్నో సవాళ్లను అధిగమిస్తూ వైద్య విద్యలో ప్రవేశం పొందారు. జయశ్రీ సాధించిన ఈ విజయంతో కుటుంబ సభ్యుల్లో ఆనందం వెల్లివిరిసింది. బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు ఆమెను అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నారు.



**కలను లక్ష్యంగా.. లక్ష్యాన్ని గమ్యంగా..**

వైద్య రంగంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలనే ఆకాంక్షను జయశ్రీ చిన్ననాటి నుంచే పెంచుకున్నారు. ఆ కలను కేవలం ఆశగా ఉంచుకోకుండా దానిని లక్ష్యంగా మార్చుకుని నిరంతరం కష్టపడ్డారు. చదువులో ఎదురయ్యే ఒత్తిళ్లు, సవాళ్లను అధిగమిస్తూ ముందుకు సాగారు. సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ చదువుపై దృష్టి సారించారు. తన లక్ష్యాన్ని చేరుకునే వరకు పట్టుదలను వీడకుండా చేసిన కృషికి ఇప్పుడు మెడికల్ సీటు రూపంలో ఫలితం దక్కింది.

**పట్టుదలతో విజయశ్రీ విజయకేతనం**

మెడికల్ సీటు సాధించడం వెనుక జయశ్రీ చేసిన కృషి, పట్టుదల ప్రధాన కారణమని పలువురు పేర్కొన్నారు. వైద్య విద్యలో ప్రవేశం కోసం విద్యార్థులు ఎంతో శ్రమించాల్సి ఉంటుందని, పోటీ తీవ్రంగా ఉన్నప్పటికీ జయశ్రీ తన లక్ష్యంపై దృష్టి కేంద్రీకరించి ముందుకు సాగారని అభినందించారు. నిరంతర సాధన, ఆత్మవిశ్వాసం, పట్టుదలతో లక్ష్యాన్ని చేరుకోవచ్చునే విషయాన్ని ఆమె విజయం నిరూపించిందన్నారు.

**చదువుతో రాణించి .. లక్ష్యాన్ని సాధించి**

కందుకూరి జయశ్రీ ఒకటి నుంచి మూడో తరగతి వరకు కర్నూలు కేంద్ర విద్యాలయంలో, నాలుగు నుంచి పదో తరగతి వరకు అనంతపురం పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయంలో విద్యాభ్యాసం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన " శ్రేష్ట " పథకం ద్వారా 11, 12 తరగతులను తమిళనాడులోని నామక్కల్ టీడీపీ ఇంటర్నేషనల్ స్కూల్‌లో సీబీఎస్ఈలో పూర్తి చేశారు. ఎలాంటి నీట్ కోచింగ్ లేకుండానే పరీక్ష రాసి 441 మార్కులు సాధించారు. ఈఎస్ఐ కోటాలో బెంగళూరు రాజాజీనగర్ ఈఎస్ఐ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు పొందారు. ఆమె విజయానికి తల్లి జల్లి కృష్ణవేణి అందించిన ప్రోత్సాహం, సహకారం కీలకంగా నిలిచాయి.

**జయశ్రీ కుటుంబంలో ఆనందోత్సాహాలు**

జయశ్రీ మెడికల్ సీటు సాధించిన విషయం తెలియడంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. తమ కుమార్తె ఇన్నాళ్లుగా పడిన కష్టానికి తగిన ఫలితం లభించిందని సంతోషం వ్యక్తం చేశారు. జయశ్రీ సాధించిన విజయం తమ కుటుంబానికి గర్వకారణమని పేర్కొన్నారు. చిన్ననాటి నుంచి ఆమె పెంచుకున్న వైద్యురాలు కావాలనే కల ఇప్పుడు నిజం కావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

**విద్యార్థులకు స్ఫూర్తిగా..**

జయశ్రీ విజయ ప్రయాణం ఇతర విద్యార్థులకు సైతం స్ఫూర్తిదాయకమని పలువురు పేర్కొన్నారు. లక్ష్యాన్ని ఎంచుకోవడం మాత్రమే కాకుండా.. దానిని సాధించే వరకు నిరంతరం కష్టపడాలని ఆమె విజయం సందేశమిస్తోందన్నారు. మధ్యలో ఎదురయ్యే అవరోధాలు, నిరాశలు, ఒత్తిళ్లకు వెనుకడుగు వేయకుండా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని జయశ్రీ నిరూపించారని తెలిపారు.

**వైద్య సేవల దిశగా తొలి అడుగు**

మెడికల్ సీటు సాధించడం జయశ్రీ విజయ ప్రయాణానికి ఇది తొలి అడుగు అని కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు పేర్కొన్నారు. వైద్య విద్యను విజయవంతంగా పూర్తి చేసి, మంచి వైద్యురాలిగా ఎదగడంతో పాటు సేవాభావంతో పనిచేసి సమాజానికి ఉపయోగపడాలని ఆకాంక్షించారు. ఆపదలో ఉన్న వారికి వైద్య సేవలు అందిస్తూ మానవతా విలువలకు ప్రాధాన్యత ఇచ్చే వైద్యురాలిగా పేరు తెచ్చుకోవాలని కోరారు.

**ఉన్నత శిఖరాలను అధిరోహించాలి**

జయశ్రీ మెడికల్ సీటు సాధించిన సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు అభినందనలు తెలిపారు. ఆమె భవిష్యత్తు మరింత ఉజ్వలంగా ఉండాలని, వైద్య విద్యలోనూ ఇదే పట్టుదలతో రాణించాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో వైద్య రంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రులకు, కుటుంబానికి, సమాజానికి గర్వకారణంగా నిలవాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ విజయాన్ని స్ఫూర్తిగా తీసుకుని భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని పలువురు ఆకాంక్షించారు. జయశ్రీ భవిష్యత్తు విజయాలతో, ఆనందంతో నిండాలని.. వైద్య విద్యలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మంచి వైద్యురాలిగా ఎదగాలని.. తన జ్ఞానం, నైపుణ్యాలను సమాజ సేవకు వినియోగిస్తూ ఎంతోమందికి అండగా నిలవాలని కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు.

# సమస్యల పరిష్కారానికి చర్యలు

## చైర్ పర్సన్ బోయగిరిజమ్మ

## తాగు .. సాగునీటిపై మాటల యుద్ధం

## జెడ్పీ సమావేశంలో వాడీవేడి చర్చ

## సమస్యలపై వైసీపీ జెడ్పీటీసీల నిలదీత




**అనంతపురం జెడ్పీ, ఆగస్టు27,(రిపబ్లిక్ న్యూస్):**
జిల్లా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశంలో ప్రజా సమస్యలపై వాడీవేడి చర్చ జరిగింది. తాగునీరు, సాగునీరు, వ్యవసాయం, విద్య, పారిశుద్ధ్యం, రహదారులు తదితర అంశాలను సభ్యులు సభ దృష్టికి తీసుకువచ్చారు. జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీ బీకే పార్థసారథి, ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి, ఎమ్మెల్యేలు, కలెక్టర్ ఓ.ఆనంద్, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, అధికారులు పాల్గొన్నారు. సభ్యులు లేవనెత్తిన సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని చైర్‌పర్సన్ ఆదేశించారు.

**సాగునీటిపై వైసీపీ జెడ్పీటీసీల నిలదీత**

సాగునీటి సమస్యలపై వైసీపీ జెడ్పీటీసీలు అధికారులను నిలదీశారు. రైతులు నారు పోసుకున్నప్పటికీ హెచ్ఎల్సీ నీరు సక్రమంగా అందక పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొందని కనేకల్లు సభ్యుడు ఆవేదన వ్యక్తం చేశారు. గండికోట నుంచి చెరువులను నింపాలని ఎల్లనూరు సభ్యుడు కోరారు. తాగునీరు, సాగునీరు, నిధుల కేటాయింపులపై సభ్యుల మధ్య వాడీవేడి చర్చ జరగడంతో సమావేశం కొంతసేపు రసాభాసగా మారింది. చివరకు ఇతర సభ్యులు, అధికారులు జోక్యం చేసుకుని పరిస్థితిని సద్దుమణిగించారు.

**వాడీవేడితో సమావేశం రసాభాస**

అయితే వైసీపీ జెడ్పీటీసీలు మాత్రం తమ నియోజకవర్గాల్లో ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను సభ దృష్టికి తీసుకురావడం తమ బాధ్యతగా పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే వాటికి సమాధానాలు ఇవ్వాల్సిన బాధ్యత అధికారపక్షంపై ఉందని స్పష్టం చేశారు. తాగునీరు, సాగునీటి అంశాలపై సభ్యుల మధ్య జరిగిన వాడీవేడి చర్చతో సమావేశం కొంతసేపు రసాభాసగా మారింది. చివరకు ఇతర సభ్యులు, అధికారులు జోక్యం చేసుకుని పరిస్థితిని సద్దుమణిగించారు. అయితే రైతుల సాగునీటి సమస్యలు, నిధుల కేటాయింపులపై వైసీపీ జెడ్పీటీసీలు లేవనెత్తిన ప్రశ్నలు సమావేశంలో ప్రధాన చర్చనీయాంశంగా మారాయి.

**రూ.90 కోట్ల పనులు ఎందుకు పూర్తికాలేదు?**

ఆత్మకూరుఅనంతపురం రూరల్ ప్రాంతానికి తాగునీటి పైప్‌లైన్ కోసం రూ.90 కోట్లు మంజూరైనా పనులు ఎందుకు పూర్తికాలేదని ఎంపీ బీకే పార్థసారథి ప్రశ్నించారు. ఎల్‌నినో ప్రభావంతో తాగునీటి సమస్య తీవ్రతరమవుతున్నందున పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ కూడా రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న తాగునీటి పైప్‌లైన్ పనులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పనులు చేయని కాంట్రాక్టర్లను తొలగించి కొత్తవారికి అప్పగించాలని కోరారు.

**24 గంటల్లో సమస్య పరిష్కారం**

తాగునీటి సమస్యలపై ఫిర్యాదుల స్వీకరణకు 9550480972 నంబర్‌తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ ఓ.ఆనంద్ తెలిపారు. డీఎంఎఫ్ నుంచి రూ.4 కోట్లు, అత్యవసర నిధుల కింద రూ.48 లక్షలు, జెడ్పీ నిధుల నుంచి రూ.60 లక్షలు తాగునీటి మరమ్మతులకు కేటాయించినట్లు వెల్లడించారు. ఫిర్యాదు అందిన 24 గంటల్లో సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు.





**శాసన మండలికి అవకాశం పట్ల కృతజ్ఞతలు**

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి మాట్లాడుతూ ఎమ్మెల్సీగా గొప్ప అవకాశాన్ని తనకుకల్పించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కి, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానన్నారు.బడుగు బలహీన వర్గాల కుటుంబానికి చెందిన వడ్డెర ఆడబిడ్డనైన తనకు శాసన మండలికి వెళ్లేందుకుఅవకాశం కల్పించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. తనకుసహాయ సహకారాలు అందించిన అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కి, ఎంపీ పార్థసారథి కిహృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

**బాధిత కుటుంబానికి రూ.50 లక్షల పరిహారం**

సెట్టూరులో గోడ కూలి విద్యార్థి మృతి చెందిన ఘటనను కళ్యాణదుర్గం జెడ్పీటీసీ సభలో ప్రస్తావించారు. బాధిత కుటుంబానికి రూ.50 లక్షల పరిహారం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని కోరారు. హాస్టల్‌లో సిద్ధంగా ఉన్న 16 మరుగుదొడ్లను వెంటనే వినియోగంలోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. మరోవైపు నార్పల, బుక్కరాయసముద్రం, వజ్రకరూరు, మడకశిర, పరిగి, రొళ్ల, కదిరి, కనగానపల్లి తదితర ప్రాంతాల సభ్యులు తమ సమస్యలను సభ ముందుంచారు. ప్రతి సమస్యను సంబంధిత అధికారులు పరిశీలించి పరిష్కరించాలని జెడ్పీ చైర్‌పర్సన్ సూచించారు.



# మానవత్వం చాటుకున్న మార్గ్స్ ఫౌండేషన్

## పక్షవాత బాధితుడికి రూ.20 వేల ఆర్థిక సాయం

## ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి భరోసా




**శ్రీ సత్యసాయి (సంక్షేమం), ఆగస్టు 27, (రిపబ్లిక్ న్యూస్):**
ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ మార్గ్స్ ఫౌండేషన్ మానవత్వాన్ని చాటుకుంది. శ్రీ సత్యసాయి జిల్లా రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలం పోలేపల్లి గ్రామానికి చెందిన చింతాకు ఆంజనేయులు పక్షవాతంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం గ్రామస్తుల ద్వారా ఫౌండేషన్ సభ్యుల దృష్టికి వచ్చింది. విషయం తెలుసుకున్న మార్గ్స్ ఫౌండేషన్ సభ్యులు ఆంజనేయులు కుటుంబ పరిస్థితిని పరిశీలించారు. అనంతరం పోలేపల్లి గ్రామానికి చేరుకుని ఫౌండేషన్ తరఫున రూ.20 వేల ఆర్థిక సాయాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యుడు చియ్యేడు గోపాల్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న కుటుంబాలకు తమ వంతు సహాయం అందించి, వారికి కొంతైనా ఆర్థిక భరోసా కల్పించడమే ఫౌండేషన్ లక్ష్యమన్నారు. ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న కుటుంబాలకు సాధ్యమైన మేరకు అండగా నిలుస్తామని తెలిపారు. తమ విజ్ఞప్తికి స్పందించి వెంటనే పోలేపల్లి గ్రామానికి వచ్చి బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన మార్గ్స్ ఫౌండేషన్ సభ్యులకు గ్రామ మాజీ సర్పంచ్ ఓబిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ భవిష్యత్తులో మరింత మంది నిరుపేదలు, ఆపదలో ఉన్న కుటుంబాలకు ఫౌండేషన్ చేయూత అందించాలని ఆకాంక్షించారు. మార్గ్స్ ఫౌండేషన్ సభ్యులు దాసరి మోహన్ బాబు, కుంటిమద్ది రమేష్, చియ్యేడు గోపాల్, చిన్నపల్లి సోమశేఖర్ రెడ్డి, విజయ్ కుమార్, మాజీ సర్పంచ్ ఓబిరెడ్డి, మాజీ ఎంపీపీ సుజాత ఆది రెడ్డి, బోయ సూరి, కొండాపురం మాజీ సర్పంచ్ రామ్మూర్తి, నసనకోట రామాంజనేయులు, జై రామ్ రెడ్డి, సీపీ నారాయణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తొండపాడు వద్ద రోడ్డు ప్రమాదం.. యువతి మృతి



**గుత్తి ఆగస్టు 27 (రిపబ్లిక్ న్యూస్ ):**
తాడిపత్రి పట్టణంలోని టైలర్స్ కాలనీకి చెందిన రామసుబ్బాచారి కుమార్తె భవ్యశ్రీ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. గురువారం తాడిపత్రి నుంచి బైక్‌పై గుత్తి గేట్స్ కళాశాలకు బయలుదేరిన ఆమె.. మార్గమధ్యంలోని తొండపాడు వద్ద ప్రమాదానికి గురయ్యారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన భవ్యశ్రీని స్థానికుల సహాయంతో 108 అంబులెన్స్‌లో గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించగా అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు, బంధువులు విషాదంలో మునిగిపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని వివరాలు సేకరించారు. ప్రమాదానికి గల కారణాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# మున్సిపల్ ఆఫీసులో బర్త్‌డే వేడుకలు

## కమిషనర్ అజయ్‌కుమార్ తీరుపై దుమారం





**శ్రీ సత్యసాయి/కదిరి క్రైమ్, ఆగస్టు 27 (రిపబ్లిక్ న్యూస్):**
ప్రజల సమస్యలు పరిష్కరించాల్సిన కదిరి మున్సిపల్ కార్యాలయం బర్త్‌డే వేడుకలకు వేదికగా మారడం వివాదాస్పదంగా మారింది. మున్సిపల్ కమిషనర్ అజయ్‌కుమార్ కార్యాలయంలోనే జన్మదిన వేడుకలు నిర్వహించుకోవడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ కార్యాలయంలో వ్యక్తిగత వేడుకలేంటి అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రజలు తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, వీధిలైట్లు తదితర సమస్యలపై అధికారులను ఆశ్రయించే మున్సిపల్ కార్యాలయంలో ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం అధికారుల నిర్లక్ష్య తీరుకు నిదర్శనం. ప్రభుత్వ కార్యాలయాలను అధికారిక అవసరాలకే వినియోగించాలనే నిబంధనలు ఉన్న నేపథ్యంలో వ్యక్తిగత అవసరాలకు ప్రభుత్వ కార్యాలయాలను వినియోగించడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు సిబ్బంది విధుల్లో భాగంగా వ్యక్తిగతంగా ప్రభుత్వ కార్యాలయాలలో వేడుకలు నిర్వహించడంతో ఈ ఘటనపై సోషల్ మీడియా వైరల్ కాగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వీటిపై చర్చ జరుగుతోంది. ప్రభుత్వ కార్యాలయాల గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని పలువురు పేర్కొంటున్నారు. జన్మదిన వేడుకలను కార్యాలయంలో నిర్వహించాల్సిన అవసరం ఏముందోనని కమిషనర్ అజయ్‌కుమార్ పై ఉన్నతాధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# కోటా హైస్కూల్‌లో మధ్యాహ్న భోజనం పరిశీలన




**గుత్తి ఆగస్టు 27 (రిపబ్లిక్ న్యూస్):**
పట్టణంలోని కోటా హైస్కూల్‌లో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) నాయకులు పరిశీలించారు. భోజనం నాణ్యత, విద్యార్థులకు అందుతున్న ఆహారం తదితర అంశాలను పరిశీలించిన అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ నాయకులు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందేలా చూడాలని కోరారు. పాఠశాలల్లో విద్యార్థుల సంక్షేమానికి సంబంధించిన అంశాలను ఎప్పటికప్పుడు పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు అందుతున్న ఆహారంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఏవైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ నియోజకవర్గ కార్యదర్శి వి.వినోద్, నియోజకవర్గ కార్యవర్గ సభ్యుడు బి.రాజేష్, మండల అధ్యక్షుడు ఎం.తన్వీర్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# స్పేస్ డే సందర్భంగా పోటీ పరీక్షలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేత.



**రేణిగుంట ఆగస్టు 27 (రిపబ్లిక్ న్యూస్ ప్రతినిధి):**-పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్లస్ ఇంటర్మీడియట్ విద్యార్థులకు స్పేస్ డే సందర్భంగా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పోటీ పరిక్షలు నిర్వహించారు. ఈ ప్రథమ, ద్వితీయ,తృతీయ విజేతలుగా షేక్ సమీరా , రేవతి , తేజస్వినిలు గెలుపొందారు . అధ్యాపకులు గురప్ప విజేతలకు షీల్డ్స్ సర్టిఫికెట్స్ ఇచ్చి అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విక్రమ్ సారాభాయ్ ప్రారంభించిన స్పేస్ టెక్నాలజీ నేడు ప్రపంచంలో 4వ దేశంగా ఎదిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు ఓ వెంకట రమణ,ఉపాద్యాయినులు పద్మా,మోహన కుమారి , ఉమామహేశ్వరులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలి

## తహసీల్దార్ జ్యోతి రత్నకుమారికి వినతి పత్రం అందజేసిన డీలర్లు

**ఆళ్లగడ్డ ఆగస్టు 27 రిపబ్లిక్ న్యూస్**
ఆళ్లగడ్డ పట్టణం లోని రేషన్ డీలర్లు ప్రజా పంపిణీ వ్యవస్థలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఆళ్లగడ్డ తహసీల్దార్ జ్యోతి రత్నకుమారికి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగారేషన్ డీలర్ల సంగం అధ్యక్షుడు మజీద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రేషన్ డీలర్ల సమస్య లను తీర్చాలని. ప్రభుత్వం రేషన్ షాప్ కు వచ్చిన రేషన్ బియాన్నిప్రతి రెండు కార్డులకు ఒకే సారి 50కిలోల బియ్యం కేటాయించే విధానాన్ని మార్చాలని, బియ్యం బస్థాలను కాటా పై పెట్టే విధానాన్ని తొలగించాలని అలాగే ఎం ఎల్ ఎస్ పాయింట్ల వద్దే బియ్యం బస్తాలను తూకం వేసి క్లియర్ కోడ్ స్కానింగ్



అనంతరం రేషన్ దుకాణాలకు పంపాలని కోరారు. ప్రభుత్వం రెండు సార్లు స్కానింగ్ చేయాలనీ అదేశాలు ఇచ్చిందని కానీ రేషన్ డీలర్లలో చాలా మంది ముసలి వాళ్ళు, అలాగే మహిళలు వున్నారని రెండు సార్లు స్కానింగ్ చేయాలంటే చాలా కష్టంగా ఉందని అందుకే ప్రభుత్వం ఇలా రెండు సార్లు స్కానింగ్ చేసే పద్ధతిని తొలగించాలని. ప్రభుత్వం ఇచ్చే కమిషన్ సరిపోవడం లేదనిప్రస్తుతం ఇచ్చే రూపాయ సరిపోవడం లేదనిమూడురూపాయలకు పెంచాలని,ట్రాన్స్పోర్ట్ ఖర్చులు పెరిగాయాని తమకు వేరే ఆదాయ వనరులు ఏమీ లేవని . తమ కుటుంబాలు నడవడం కూడా కష్టంగా ఉందని.కావున కూటమి ప్రభుత్వం తమ కష్టాలు గుర్తించి తమను ఆదుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు కృష్ణమూర్తి, శ్రీనాథ్, దస్తగిరి రెడ్డి, నాగయ్య రాజేంద్రనాథ్ రెడ్డి, తిరుపాలైడ్డి, లక్ష్మి రెడ్డి బీసీ రాముడు, జక్కా నాగరాజు, చరణ్, తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రతలో కొత్త ప్రమాణాలకు శ్రీకారం

## 42 చెత్త సేకరణ ఈ-ఆటోలు రాక.. కేసీ కెనాల్‌లో గుర్రపుడెక్క తొలగింపు ముమ్మరం









**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 27)**
కర్నూలు నగరంలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత పటిష్టం చేసి, పరిశుభ్రతలో కొత్త ప్రమాణాలను నెలకొల్పేందుకు నగరపాలక సంస్థ విస్తృత కార్యాచరణ చేపడుతోందని కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. ఆయన నగరంలోని పలు ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.
కిడ్స్ వరల్డ్ కూడలి, బుధవారపేట కూడలి, వినాయక ఘాట్, ఓమెగా ఆసుపత్రి ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించిన కమిషనర్.. విజయపురి కాలనీ, శివప్రియ నగర్‌లో పీజీఆర్ఎస్ ఫిర్యాదులను పరిశీలించారు. పరిమళ నగర్‌లోని అన్న క్యాంటీన్‌ను తనిఖీ చేశారు. 5 రహదారుల కూడలి, రైల్వే స్టేషన్ సమీపంలో లేబర్ అడ్డా ఏర్పాటుకు అనువైన ప్రాంతాలను పరిశీలించారు. వెంకటరమణ కాలనీలో విశాల్ మార్ట్ వెనుక ఈ-ఆటోల పార్కింగ్, చార్జింగ్, గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్ ఏర్పాట్లను పరిశీలించారు.

**91 ఈ-ఆటోలు.. తొలి దశలో 42 రాక**

స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా త్వరలో 91 చెత్త సేకరణ ఈ-ఆటోలు అందుబాటులోకి రానున్నాయని కమిషనర్ తెలిపారు. ఇప్పటికే తొలి దశలో 42 ఈ-ఆటోలు నగరానికి చేరుకున్నాయని, మిగిలిన వాహనాలు కూడా త్వరలో అందుబాటులోకి వస్తాయని చెప్పారు. వీటి ద్వారా నగరంలోని అన్ని ప్రాంతాల్లో చెత్త సేకరణ వ్యవస్థను మరింత పటిష్టం చేయనున్నట్లు వెల్లడించారు. ఈ-ఆటోల కోసం విశాల్ మార్ట్ వెనుక పార్కింగ్, చార్జింగ్, గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ పాయింట్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

**దోమల నియంత్రణకు ప్రత్యేక చర్యలు**

నగరంలో దోమల ఉత్పత్తి కేంద్రాలను గుర్తించి నిర్మూలించేందుకు అధికారులు, పారిశుద్ధ్య కార్మికులు నిరంతరం శ్రమిస్తున్నారని ఓబులేసు తెలిపారు. ఇటీవల డ్రోన్ ద్వారా బీటీఐ బయో లార్విసైడ్ పిచికారీ చేసినప్పటికీ, మరింత సమర్థవంతంగా దోమల నియంత్రణ కోసం కార్మికులు స్వయంగా కేసీ కెనాల్‌లోకి దిగి పిచికారీ చేపట్టారని వివరించారు.
తేమ, అపరిశుభ్ర వాతావరణంలో పనిచేస్తూ ఫంగల్ ఇన్ఫెక్షన్లు, దురద, ఎర్రటి దద్దుర్లు, మంట వంటి ఇబ్బందులను ఎదుర్కొంటున్నప్పటికీ కార్మికులు విధులు నిర్వర్తిస్తున్నారని చెప్పారు. పాములు, తేళ్లు, జర్రులు, ఎలుకలతో పాటు విపరీతమైన దోమల ముప్పును సైతం లెక్కచేయకుండా వారు పనిచేస్తున్నారని, వారి సేవలను ప్రతి ఒక్కరూ గుర్తించి అభినందించాలని కోరారు.

**కేసీ కెనాల్‌లో గుర్రపుడెక్క తొలగింపు ముమ్మరం**

కేసీ కెనాల్‌లో పేరుకుపోయిన గుర్రపుడెక్కను పూర్తిస్థాయిలో తొలగించేందుకు హిటాచీలు, ట్రాక్టర్లు, టిప్పర్లను వినియోగిస్తూ యుద్ధప్రాతిపదికన పనులు చేపడుతున్నట్లు కమిషనర్ తెలిపారు. రోజుకు సుమారు 70 నుంచి 100 ట్రిప్పుల వరకు గుర్రపుడెక్కను తొలగించి తరలిస్తున్నామని చెప్పారు. కెనాల్‌ను పరిశుభ్రంగా మార్చడంతో పాటు దోమల ఉత్పత్తి కేంద్రాలను నిర్మూలించడమే లక్ష్యంగా పనులను వేగవంతం చేస్తున్నట్లు పేర్కొన్నారు.

**ప్రజల భాగస్వామ్యంతోనే చెత్త రహిత నగరం**

చెత్త సేకరణ, తరలింపు, పారిశుద్ధ్య నిర్వహణలో ఆధునిక విధానాలను అమలు చేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యమని కమిషనర్ తెలిపారు. వీధులు, ప్రధాన రహదారులు, కాలనీలు, బహిరంగ ప్రదేశాల్లో పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నట్లు చెప్పారు.
దోమల నియంత్రణ కేవలం నగరపాలక సంస్థ బాధ్యత మాత్రమే కాదని, ప్రజలందరి సమిష్టి బాధ్యత అని స్పష్టం చేశారు. ఇళ్లలో, పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా సహకరించాలని కోరారు. చెత్తను తడి, పొడి చెత్తగా వేరు చేసి పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలని సూచించారు. ప్రజల భాగస్వామ్యంతో కర్నూలును పరిశుభ్రమైన, దోమల రహిత నగరంగా తీర్చిదిద్దగలమని కమిషనర్ చల్లా ఓబులేసు పేర్కొన్నారు.
కార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, డీఈఈలు పవన్‌కుమార్ రెడ్డి, నరేష్, ఏఈలు వైష్ణవి సీవీఆర్, ప్రవీణ్‌కుమార్ రెడ్డి, ఖాసీం వలి, రాజశేఖర్, సానిటరీ ఇన్‌స్పెక్టర్లు హుస్సేన్, మునిస్వామి, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ దివాకర్ నాయుడు, ట్యాబ్ ఇన్‌స్పెక్టర్ రవి, వెహికల్ ఇన్‌చార్జి కురుబ మధు తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో నూతన క్రిటికల్ కేర్ బ్లాక్

## ఆగస్టు 31న కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జె.పి. నడ్డా చేతుల మీదుగా వర్చువల్ ప్రారంభోత్సవం

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 27)**
కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన క్రిటికల్ కేర్ బ్లాక్‌ను ఆగస్టు 31న కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జె.పి. నడ్డా వర్చువల్ విధానంలో ప్రారంభించనున్నారు. న్యూ డయాగ్నొస్టిక్ బ్లాక్‌లోని 3వ, 4వ అంతస్తుల్లో ఏర్పాటు చేసిన ఈ క్రిటికల్ కేర్ బ్లాక్‌ను ఎల్ఈడీ స్క్రీన్ ద్వారా ప్రారంభించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రారంభోత్సవ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు పరిశీలించారు. క్రిటికల్ కేర్ బ్లాక్‌లో జరుగుతున్న పనులను పరిశీలించడంతో పాటు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు చేపట్టాల్సిన



ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. అవసరమైన సూచనలు, ఆదేశాలను జారీ చేశారు.
నూతన క్రిటికల్ కేర్ బ్లాక్ అందుబాటులోకి రావడంతో అత్యవసర పరిస్థితుల్లో ఉన్న, తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవకాశం కలుగుతుందని



సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు తెలిపారు.
కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్‌తో పాటు సిఎస్ఆర్ఎంఓ డా. పి. పద్మజ, డిప్యూటీ సిఎస్ఆర్ఎంఓ డా. వి. పద్మజ, ఆర్ఎంఓ డా. వెంకట రమణతో పాటు ఇతర ఆసుపత్రి అధికారులు పాల్గొన్నారు.

# గాజులదిన్నె ప్రాజెక్ట్‌కు నీరు విడుదల చేయాలి

## 68 చెరువులను నింపి తాగునీటి సమస్యను పరిష్కరించాలి -కలెక్టర్‌ను కోరిన ఎమ్మెల్యేలు గౌరు చరిత, కేఈ శ్యాంబాబు

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 27)**
పాణ్యం, పత్తికొండ నియోజకవర్గాల్లో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు గాజులదిన్నె ప్రాజెక్టుతో పాటు 68 చెరువులకు నీటిని విడుదల చేయాలని ఎమ్మెల్యేలు గౌరు చరిత, కేఈ శ్యాంబాబు జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరిని కోరారు.
కలెక్టర్‌తో సమావేశమైన ఇరువురు ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల్లో ప్రజలు, పశువులు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్న విషయాన్ని వివరించారు. 68 చెరువులను నీటితో నింపితే భూగర్భ జలాలు పెరిగి తాగునీటి సమస్యకు కొంతమేర పరిష్కారం లభిస్తుందని తెలిపారు. గాజులదిన్నె ప్రాజెక్టుకు నీటిని విడుదల చేయాలని కోరారు.
అదేవిధంగా హంద్రీ నది పరీవాహక ప్రాంతంలోని గ్రామాల్లో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు హంద్రీ నదికి కూడా నీటిని విడుదల చేయాలని ఎమ్మెల్యే గౌరు



చరిత విజ్ఞప్తి చేశారు.
ఎమ్మెల్యేల విజ్ఞప్తిపై జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి స్పందిస్తూ జిల్లాలో తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రస్తుతం తాగునీటి అవసరాల కోసం మాత్రమే నీటిని విడుదల చేస్తున్నామని స్పష్టం చేశారు. 68 చెరువులకు




నీటిని విడుదల చేసే అంశాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తదుపరి చర్యలు చేపడతామని తెలిపారు.
సమావేశంలో నీటిపారుదల శాఖ ఎస్ఈ శైలేశ్వర్, హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈ రాజన్ బాబు, పత్తికొండ మార్కెట్ యార్డు చైర్మన్ నబి రసూల్ పాల్గొన్నారు.

# రేషన్ డీలర్ల నిరసన -మా సమస్యలు పరిష్కరించాలని తహసిల్దార్ జి.సుభద్రమ్మకు వినతి పత్రం సమర్పించిన సంఘం నాయకులు

**పాములపాడు:-** పాములపాడు మండలంలోని, ప్రభుత్వ రేషన్ షాపుల డీలర్ల సంఘం అధ్యక్షుడు జి.నాగభూషణరావు, కార్యదర్శి ఎం.వి.సుధాకర్, ట్రెజరర్ ఎస్.టి. హుస్సేన్ సాహెబ్ ల ఆధ్వర్యంలో తమ సమస్యలు పరిష్కరించాలని అందరితో కలిసి తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం వారు తహసీల్దార్ జీ.సుభద్రమ్మకు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు జి.నాగభూషణం రావు, కార్యదర్శి ఎం.వి.సుధాకర్, ట్రెజరర్ ఎస్.టి.హుస్సేన్ సాహెబ్, తదితర నాయకులు మాట్లాడుతూ ప్రస్తుతం ఇస్తున్న కమిషన్‌ను రూపాయి నుంచి మూడు రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రతి రెండు కార్డులకు ఒకేసారి 50 కిలోల బియ్యం కేటాయించే విధానాన్ని మార్చాలని, బియ్యం బస్తాలను కాటపై పెట్టే విధానాన్ని తొలగించాలని కోరారు. అలాగే ఎంఎల్ఎస్ పాయింట్ల వద్దే బియ్యం బస్తాలను తూకం వేసి, క్లియర్ కోడ్ స్కానింగ్ అనంతరం రేషన్ దుకాణాలకు పంపించాలని విజ్ఞప్తి చేశారు.రేషన్ షాపుల్లో స్కానింగ్ నిర్వహించేందుకు ప్రభుత్వం స్మార్ట్ మొబైల్ ఫోన్లు అందించాలని కోరుతూ తహసీల్దార్-జి.సుభద్రమ్మ కు డీలర్ల సంఘం నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ ల సంఘం సభ్యులుకె.హైమావతి, బి.చంద్రకళ, ఎం.శేఖర్, ఎం.సునీల్, పి.గోపాలరెడ్డి, ఈ.మాణిక్యారావు, ఎస్.సంజన్న, ఎస్.తిరుపాలు, టి.శేషపని శర్మ, బి.సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మేన మామ కుమారుడి వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ.





**ఆళ్లగడ్డ ఆగస్టు 27 రిపబ్లిక్ న్యూస్** ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ తన మేన మామ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే ఎస్ వి మోహనరెడ్డి కుమారుడు జనక్ రెడ్డి వివాహ వేడుకలో పాల్గొన్నారు.హైదరాబాద్ లో జరిగిన ఆత్మీయ వివాహ వేడుకల్లో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ భార్గవ్ రామ్ దంపతులు,టీడీపీ యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ భార్గవ్ రామ్ దంపతులు.

# వివాహ వేడుకకు హాజరైన మాజీ రాజ్యసభ సభ్యులు గంగుల ప్రతాప్ రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి





**ఆళ్లగడ్డ ఆగస్టు 27 రిపబ్లిక్ న్యూస్** ప్రొద్దుటూరు పట్టణంలోని శ్రీదేవి కళ్యాణ మండపం నందు గోస్పాడు గ్రామ వాస్తవ్యులు ప్రసాద్ రెడ్డి మనవరాలు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ రాజ్యసభ సభ్యులు గంగుల ప్రతాప్ రెడ్డి, కర్నూల్ పార్లమెంట్ పరిశీలకులు శ్రీ గంగుల ప్రభాకర్ రెడ్డి. అనంతరం జమ్మలమడుగు పట్టణం లోని అల్లివారి వివాహ సత్రం నందు మైలవరం మండలం దన్నవాడ గ్రామ వాస్తవ్యులు అల్లె బాలనాగిరెడ్డి కుమారుని వివాహానికి హాజరై నూతన వధువరులను ఆశీర్వాధించి శుభాకాంక్షలు తెలియజేసినకర్నూల్ పార్లమెంట్ పరిశీలకులు గంగుల ప్రభాకర్ రెడ్డి.

# ఆకతాయిల పట్ల అప్రమత్తంగా ఉండాలి - ఎస్సై జగన్మోహన్

**బండి ఆత్మకూరు, ఆగస్టు 27,( రిపబ్లిక్ న్యూస్ ):-** విద్యార్థినీలు ఆకతాయిల పట్ల ఎంతో అప్రమత్తంగా ఉండాలని ఎస్సై జగన్మోహన్ సూచించారు. గురువారం ఆయన స్థానిక మోడల్ స్కూల్లో 9 వ తరగతి, పది, ఇంటర్మీడియట్ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యంగా బాలికలు పాఠశాలలకు వెళ్లేటప్పుడు కానీ.. వచ్చేటప్పుడు కానీ .. దారిలో లేదా ఇంటి వద్ద కానీ ఎక్కడైనా సరే ఎవరైనా ఆకతాయిలు అసభ్యంగా ప్రవర్తించిన అలాంటి వారిని ఊరికే వదలకుండా పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. అలాగే



మహిళలపై అఘాయిత్యాలు చేయడం వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారినీ కఠినంగా శిక్షించడం కోసం నూతన చట్టాలను ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన బి.ఎన్.ఎస్ కొత్త చట్టాలపై విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. ఎవరికైనా ఏదైనా ఇబ్బంది కలిగితే 9121101094 నంబర్ ని సంప్రదించాలని ఎస్సై సూచించారు. అనంతరం పోలీసు స్టేషన్లో మైనర్ బాలురు మోటార్సైకిల్ డ్రైవింగ్ చేయడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వారి తల్లిదండ్రులను పిలిపించి వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. చిన్నపిల్లలకు మోటార్ సైకిల్ ఇచ్చి రోడ్లపైకి పంపితే వారి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీదేవి ఇతర పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# 80 శాతం రాయితీతో రైతులకు విత్తనాలు

**బండి ఆత్మకూరు, ఆగస్టు 27,( రిపబ్లిక్ న్యూస్):-** రైతులు ప్రస్తుత వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని తక్కువ కాలంలో దిగుబడి వచ్చే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ సూచించారు. ఇందుకోసం సుమారు 80 శాతం రాయితీతో రైతులకు విత్తనాలు అందించేందుకు




ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఆయన సూచించారు. గురువారం ఆయన బండి ఆత్మకూరు గ్రామంలో సాగుచేసిన పత్తి పంటను పరిశీలించారు. రైతులు ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా వరి సాగుకు బదులుగా ప్రత్యామ్నాయ స్వల్పకాలిక పంటల సాగుపై దృష్టి సారించాలని వారు సూచించారు. ముఖ్యంగా మినుము, పెసర వంటి పప్పుధాన్య పంటలను సాగు చేయడం ద్వారా తక్కువ కాలంలో పంట చేతికి వస్తుందన్నారు. నీటి వినియోగాన్ని తగ్గించుకోవచ్చని తెలిపారు.బండి ఆత్మకూరు మండలానికి ప్రత్యామ్నాయ పంటలైన మినుము విత్తనాలు మండలానికి విబిఎన్8 రకం 50 క్వింటాలు, విబిఎన్ 10 రకం 20 క్వింటాలు మంజూరయ్యాయని ఏవో తెలిపారు. అవసరమైన రైతులు కేటాయించారాని కావున రైతులు వీటిని సద్వినియం చేసుకోవాలని కోరారు. ప్రస్తుతం రాయితీ విత్తనాల కోసం స్థానిక రైతు సేవా కేంద్రంలో తమ పేర్లు నమోదు చేయించుకోవాలని ఆయన తెలిపారు. వీటితోపాటు ఫార్మర్ ఐడి కోసం రైతులు రైతు సేవ కేంద్రంలో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ అనూష, వ్యవసాయ విస్తరణ సిబ్బంది అగ్రస్ఫ్ పలువురు రైతులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో నిద్రిస్తూ ఉన్న ఓర్వకల్లు ఎలిమెంట్ స్కూల్ హెచ్ఎం

**పాఠశాలలోనే నిద్రిస్తున్నారంటూ వీడియో వైరల్.. విద్యాశాఖ అధికారుల చర్యలపై సర్వత్రా చర్చ**








**ఓర్వకల్లు ప్రతినిధి, ఆగస్టు 27 (రిపబ్లిక్ న్యూస్)**
కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండల కేంద్రంలో విద్యార్థులకు,విద్యాబుద్ధులు నేర్పి, వారికి ఆదర్శంగా నిలవాల్సిన ఓ ప్రభుత్వ పాఠశాలప్రధానోపాధ్యాయుడి పై విధి నిర్వహణలో నిద్రిస్తున్నారనే ఆరోపణలు తీవ్ర చర్చకు దారితీశాయి. అక్కడ ఉన్న విద్యార్థులను అడిగి తెలుసుకోగా స్కూలుకు వచ్చిన ప్రతిరోజు ఇలాగనే హెచ్ఎం నిద్రిస్తూనే ఉంటాడని విద్యార్థులు తెలపడం జరిగింది , విధిసమయంలో హెచ్ఎం నిద్రిస్తున్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారడంతో స్థానికంగా కలకలం రేగింది. గురువును సమాజంలో ఎంతో గౌరవప్రదమైన స్థానంలో చూస్తారు. అలాంటి, బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న ప్రధానోపాధ్యాయుడు విధి సమయంలో నిద్రిస్తున్నట్లు కనిపించడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల నిర్వహణతో పాటు విద్యార్థుల క్రమశిక్షణ, విద్యా ప్రమాణాలను పర్యవేక్షించాల్సిన హెచ్ఎం ఇలా వ్యవహరిస్తే మిగతా ఉపాధ్యాయులపై కూడా ప్రభావం పడుతుందని పలువురు,వ్యాఖ్యానిస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. అయితే వీడియోలో కనిపిస్తున్న వ్యక్తి మద్యం సేవించిన విషయం అధికారికంగా నిర్ధారణ కావాల్సి ఉంది. ఘటనపై విద్యాశాఖ అధికారులు సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెల్లడించాల్సిన అవసరం ఉంది. ఎంఈఓతో పాటు ఉన్నతాధికారులు స్పందించి, ఘటనపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో స్పష్టం చేయాలని స్థానికులు కోరుతున్నారు. విద్యార్థులకు ఆదర్శంగా నిలవాల్సిన ఉపాధ్యాయులు విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరించేలా అధికారులు కఠిన పర్యవేక్షణ చేపట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఇలాంటివి మరల జరగకుండా చూడవలసిందిగా విద్యాశాఖ అధికారులకు ఓర్వకల్లు గ్రామ ప్రజలు అధికారులని వేడుకుంటున్నారు

# అక్టోబర్ 2 నాటికి లెగసీ వ్యర్థాల తొలగింపు పూర్తి చేయాలి

**స్వచ్ఛ అవార్డుల కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలి -మున్సిపల్ కమిషనర్లు, పబ్లిక్ హెల్త్ ఈఈలకు కలెక్టర్ డా. ఏ. సిరి ఆదేశం**




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 27)**
జిల్లాలోని మున్సిపాలిటీల్లో ఏళ్ల తరబడి పేరుకుపోయిన లెగసీ వ్యర్థాల తొలగింపు పనులను అక్టోబర్ 2 నాటికి పూర్తిస్థాయిలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి మున్సిపల్ కమిషనర్లు, పబ్లిక్ హెల్త్ ఈఈలను ఆదేశించారు. కలెక్టరేట్ నుంచి స్వర్ణాంధ్రస్వచ్ఛ ఆంధ్ర, అమృత్ 2.0, పబ్లిక్/కమ్యూనిటీ టాయిలెట్ల పురోగతి తదితర అంశాలపై మున్సిపల్ కమిషనర్లు, పబ్లిక్ హెల్త్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మున్సిపాలిటీల్లో సుమారు 13 లక్షల మెట్రిక్ టన్నుల లెగసీ వ్యర్థాలు ఉండగా, ఇప్పటివరకు దాదాపు 11 లక్షల మెట్రిక్ టన్నుల వ్యర్థాల నిర్వహణ పనులు పూర్తయ్యాయని తెలిపారు. మిగిలిన వ్యర్థాలను అక్టోబర్ 2 నాటికి పూర్తిగా తొలగించాలని ఆదేశించారు. టెండర్ ప్రక్రియలో పెండింగ్‌లు ఉంటే వెంటనే పరిష్కరించి పనులను వేగవంతం చేయాలని సూచించారు.
ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్ల ఏర్పాటులో మూడు మున్సిపాలిటీల్లో పనులు ప్రారంభమయ్యాయని, గూడూరు మున్సిపాలిటీలో మాత్రం ఇంకా పనులు ప్రారంభం కాలేదని తెలిపారు. గూడూరులోనూ వెంటనే పనులు ప్రారంభించి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. అమృత్ 2.0 కింద మంజూరైన పనులను త్వరగా ప్రారంభించి గ్రౌండింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని, నీటి వనరుల పునరుజ్జీవన పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని సూచించారు.
సెప్టెంబర్ నెలాఖరులోగా జిల్లాలో నిర్దేశించిన ప్లాంటేషన్ లక్ష్యాలను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కర్నూలు, ఆదోని, పత్తికొండ డివిజన్లలో ఏర్పాటు చేయనున్న ఎఫ్ఎస్‌టీపీల పనులను వేగవంతం చేయాలని, టెండర్లు, ఏజెన్సీల ఎంపికలో జాప్యం ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరించాలని సూచించారు. బల్క్ వేస్ట్ జనరేటర్ల పూర్తి వివరాలను 10 రోజుల్లో సేకరించి, సెప్టెంబర్ 6 నాటికి స్వీయ వ్యర్థ నిర్వహణ చేపట్టని వారందరికీ నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలోని 484 పంచాయతీలకు గాను 426 ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్ల నిర్మాణం పూర్తయిందని తెలిపారు. మిగిలిన షెడ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయడంతో పాటు, ఇప్పటికే నిర్మించిన షెడ్లలో నీరు, విద్యుత్, రోడ్డు సౌకర్యాలు లేని చోట 10 రోజుల్లోగా సౌకర్యాలు కల్పించాలని డీపీఓను ఆదేశించారు. జూలై నెలాఖరులో మంజూరైన సోక్‌పిట్ల పనులను కూడా వేగవంతం చేయాలని సూచించారు.

**స్వచ్ఛ అవార్డులకు ఉత్తమ సంస్థల ఎంపిక**
స్వచ్ఛతలో ఉత్తమంగా ఉన్న పాఠశాలలు, ఆసుపత్రులు, బస్‌స్టేషన్లు, హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలలు, గ్రామ పంచాయతీలు, ప్రభుత్వ కార్యాలయాలు, అంగన్‌వాడీలు, రైతు బజార్లు, స్వచ్ఛ కాలనీలు, ఎన్జీవోలు, దేవాలయాలు, ఇతర ఆధ్యాత్మిక సంస్థలు, రైల్వే స్టేషన్లను ఈ నెల 30వ తేదీలోగా గుర్తించి స్వచ్ఛ అవార్డులకు ప్రతిపాదించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

**మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి**
మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి చేపడుతున్న ఏర్పాట్లను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పోలింగ్ స్టేషన్ల డ్రాఫ్ట్ ప్రకటనలు, అభ్యంతరాల పరిష్కార ప్రక్రియను నిబంధనల మేరకు పూర్తి చేయాలని సూచించారు. ప్రజల నుంచి సూచనలు, అభ్యంతరాలు స్వీకరించేందుకు గ్రామ సభలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.
ఈ సమావేశంలో కర్నూలు మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేసు, డీపీఓ భాస్కర్, సీపీఓ భారతి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్, ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, పబ్లిక్ హెల్త్ ఈఈ గుర్రప్ప, ఆదోని మున్సిపల్ కమిషనర్ నయీం అహ్మద్, గూడూరు మున్సిపల్ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్లకు మిషన్ వాత్సల్య పథకాలపై అవగాహన



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 27)**
ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ పి. విజయ ఆధ్వర్యంలో గురువారం అంగన్వాడీ టీచర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి టీ. శారద గారు పాల్గొని అంగన్వాడీ టీచర్లకు “మిషన్ వాత్సల్య” పథకంలోని వివిధ కార్యక్రమాలు, బాలల రక్షణకు సంబంధించిన సేవలు, పథకాల ద్వారా పిల్లలకు అందించే సహాయ సహకారాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా బాలల పరిరక్షణ అధికారి టి శారద మాట్లాడుతూ బాలల హక్కులు, రక్షణ విషయంలో అంగన్వాడీ టీచర్లు కీలక పాత్ర పోషించాలని సూచించారు. ముఖ్యంగా బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, బాలలపై జరిగే అఘాయిత్యాలను నిరోధించేందుకు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో బాలల సమస్యలను గుర్తించి, అవసరమైన సందర్భాల్లో సంబంధిత అధికారులకు సమాచారం అందించడం ద్వారా బాలలకు రక్షణ కల్పించేందుకు అంగన్వాడీ టీచర్లు కృషి చేయాలని ఆమె సూచించారు. బాలల భద్రత, సంరక్షణ, సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హులైన ప్రతి బాలుడికి చేరేలా క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని చైల్డ్ హెల్ప్ లైన్ -1098 కి సమాచారం అందించాలని సూచించారు .

# రేషన్ డీలర్ల పని భారం తగ్గించాలి

**కమీషన్‌ను రూ.1 నుంచి రూ.3కు పెంచాలని వినతి**



**గుత్తి ఆగస్టు 27 (రిపబ్లిక్ న్యూస్ ):**
రేషన్ డీలర్ల పని భారం తగ్గించడంతో పాటు కమీషన్‌ను పెంచాలని కోరుతూ గుత్తి మండలం, పట్టణ రేషన్ డీలర్ల అసోసియేషన్ ప్రతినిధులు రెవెన్యూ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. మండల రేషన్ డీలర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో డీలర్లు గురువారం ఉప తహశీల్దార్ సూర్యనారాయణను కలిసి తమ సమస్యలను వివరించారు. వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు.
డీలర్లు మాట్లాడుతూ.. గత నాలుగు దశాబ్దాలుగా ప్రభుత్వ ఆదేశాల మేరకు రేషన్ దుకాణాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం పెరుగుతున్న ఖర్చులకు అనుగుణంగా కమీషన్ లేకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కిలో బియ్యానికి రూ.1 మాత్రమే కమీషన్ లభిస్తోందన్నారు. దుకాణాల అద్దె, విద్యుత్ బిల్లులు, హమాలీ, రవాణా తదితర ఖర్చులు పోగా నెలకు రూ.5 వేల నుంచి రూ.6 వేల వరకు కూడా ఆదాయం మిగలడం లేదని పేర్కొన్నారు. దీంతో కుటుంబ పోషణ భారంగా మారిందని తెలిపారు.
ప్రస్తుతం కిలో బియ్యానికి ఇస్తున్న కమీషన్‌ను రూ.1 నుంచి రూ.3కు పెంచేలా ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని అధికారులను కోరారు. రేషన్ దుకాణాల నిర్వహణకు అయ్యే ఖర్చులను దృష్టిలో ఉంచుకుని డీలర్లకు గిట్టుబాటు అయ్యే విధంగా కమీషన్ పెంచాల్సిన అవసరం ఉందన్నారు.
రేషన్ సరుకుల పంపిణీ సమయంలో ప్రతి రెండు కార్డులకు ఒకసారి 50 కిలోల బియ్యం బస్తాను ఎత్తి కాటాపై పెట్టే నిబంధనను తొలగించాలని డీలర్లు కోరారు. బియ్యం బస్తాలను ఎం.ఎల్.ఎస్. పాయింట్ల వద్దే తూకం వేసి, క్యూ.ఆర్. కోడ్ స్కానింగ్ పూర్తి చేసిన అనంతరం రేషన్ దుకాణాలకు పంపించే విధానాన్ని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనివల్ల డీలర్లపై పని భారం తగ్గడంతో పాటు పంపిణీ ప్రక్రియ మరింత సులభతరం అవుతుందని తెలిపారు.
తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, త్వరగా పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని రేషన్ డీలర్లు కోరారు. కార్యక్రమంలో గుత్తి మండలం, పట్టణ రేషన్ డీలర్ల అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్.దాదాపీర్, గౌరవ అధ్యక్షుడు కె.నాగరాజు, కార్యదర్శి ఎం.వలి రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర అవార్డుల్లో ప్రతి కేటగిరీలో జిల్లాకు అవార్డు దక్కేలా కృషి చేయాలి

**: జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా**



**నంద్యాల బ్యూరో, ఆగస్టు 27 (రిపబ్లిక్ న్యూస్).**
స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు2026 పోటీలకు జిల్లాలోని అన్ని శాఖలు, సంస్థలు సమర్థవంతంగా సిద్ధం కావాలని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మొత్తం 21 కేటగిరీలలో రాష్ట్ర మరియు జిల్లా స్థాయి పురస్కారాలు అందించనున్న నేపథ్యంలో, ప్రతి కేటగిరీలోనూ జిల్లాకు కనీసం ఒక రాష్ట్ర స్థాయి అవార్డు దక్కేలా నాణ్యమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు.

**అవార్డుల కేటగిరీలు**
స్వచ్ఛ మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలు, విలేజ్ ఆర్గనైజేషన్లు, పాఠశాలలు, అంగన్‌వాడీలు, ఆసుపత్రులు, ప్రభుత్వ కార్యాలయాలు, బస్ స్టేషన్లు, రైతుబజార్లు, హాస్టళ్లు, పరిశ్రమలు, ఎమ్మెస్ ఎం ఇలు, ఉత్తమ ఎన్జీవోలు, శానిటేషన్ వర్కర్లు, గ్రీన్ అంబాసిడర్లు, రెసిడెన్షియల్ స్కూల్స్, స్వచ్ఛ కాలనీలు, టూరిస్ట్ & హెరిటేజ్ సైట్లు, పార్కులు & అర్బన్ గ్రీన్ స్పేసెస్, దేవాలయాలు/ధార్మిక సంస్థలు, రైల్వే స్టేషన్లు తదితర విభాగాల్లో అవార్డులు అందించనున్నారనీ తెలిపారు.
ఐదుగురు సభ్యులతో కూడిన జిల్లా స్థాయి కమిటీ ద్వారా నామినేషన్ల క్షేత్రస్థాయి పరిశీలన ఉంటుందన్నారు.
సెప్టెంబరు 8న అర్హత పొందిన నామినేషన్లను రాష్ట్ర స్థాయికి పంపించడం, సెప్టెంబరు 1021: రాష్ట్ర స్థాయి థర్డ్ పార్టీ ఏజెన్సీ ద్వారా మూల్యాంకనం,
సెప్టెంబరు 25 తుది నివేదిక సమర్పణ, సెప్టెంబరు 27 ర్యాంకింగ్స్ ప్రకటన, అక్టోబరు 2 రాష్ట్ర మరియు జిల్లా స్థాయిలో పురస్కారాల ప్రదానోత్సవం ఉంటుందన్నారు.
నామినేషన్లలో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని, పారిశుధ్య నిర్వహణ, చెత్త సేకరణ మరియు శాస్త్రీయ నిర్వహణ, ప్లాస్టిక్ వినియోగ నియంత్రణ, కిచెన్ గార్డెన్స్, పరిశుభ్రమైన పరిసరాలు, ప్రజల భాగస్వామ్యం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని నామినేషన్లకు వెయిటేజ్ ఇవ్వనున్నందున, సంబంధిత శాఖలు పూర్తి వివరాలతో ఆధారాలతో కూడిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. జిల్లా స్థాయి కమిటీలో పిడి మెప్మా, పిడి డి ఆర్ డి ఏ, నంద్యాల మున్సిపల్ కమిషనర్, డిప్యూటీ సీఈవో, డిపిఓ సభ్యులుగా ఉంటారని తెలిపారు. కమిటీ సభ్యులు సమన్వయంతో క్షేత్రస్థాయిలో పరిశీలనలు నిర్వహించి, అర్హత కలిగిన ఉత్తమ సంస్థలు, గ్రామాలు, మున్సిపాలిటీలు మరియు ఇతర విభాగాలను ఎంపిక చేయాలని ఆదేశించారు.
మూల్యాంకనానికి అవసరమైన డేటాను సిద్ధం చేసి సమర్పించేందుకు ముందస్తు ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు. ప్రక్రియను సమన్వయంతో పూర్తి చేసి, స్వచ్ఛ ఆంధ్ర అవార్డుల్లో నంద్యాల జిల్లాకు అత్యుత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# కాల్వబుగ్గ శ్రీరామేశ్వర స్వామి ఆలయానికి పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

**ముఖ్యఅతిథిగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి**

**బుగ్గ రామేశ్వర స్వామికిప్రత్యేక పూజలు నిర్వహించిన పాణ్యం ఎమ్మెల్యే**







**ఓర్వకల్ ప్రతినిధి, ఆగస్టు 27 (రిపబ్లిక్ న్యూస్)**కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలంకాలబుగ్గ శ్రీరామేశ్వరస్వామి ఆలయంలో ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరంఓర్వకల్లు మండలంలోని బుగ్గ రామేశ్వరస్వామి ఆలయాన్ని పాణ్యం ఎమ్మెల్యే, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రూ.45 లక్షల వ్యయంతో నిర్మించిన ఆలయ ప్రహరీ గోడను ప్రారంభించారు. ఆలయ అభివృద్ధి పనులు, భక్తులకు అందుతున్న సౌకర్యాలపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఓర్వకల్లు మండలం కాల్వబుగ్గలో రూ.2 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 16 గదుల నిర్మాణానికి ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, టీటీడీ పాలకమండలి సభ్యుడు మల్లెల రాజశేఖర్ గౌడ్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తులకు మెరుగైన వసతులు కల్పించే లక్ష్యంతో గదుల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లక్ష్మణరావు, టీడీపీ మండల కన్వీనర్ నాగిరెడ్డి, ఆలయ ఈఓ మదిలేటి, ఆలయ చైర్మన్ కాటినేని నారాయణ ఆలయ ధర్మకర్తలు, ఎండోమెంట్ అధికారులు, , టిడిపి సీనియర్ నాయకులు గుట్టపాడు మోహన్ రెడ్డి, శకునాల హరికృష్ణ గౌడ్ మురళి రెడ్డి, ఓరకలు ఎమ్మార్వో ఎమ్మార్వో విద్యాసాగర్, ఎంపీడీవో నాగ అనసూయ, సంబంధిత అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటి తాళాలు పగులగొట్టి చోరీలు.. ఇద్దరు అరెస్ట్

**15 తులాల బంగారం, 20 తులాల వెండి ఆభరణాలు స్వాధీనం**



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 27)**
కర్నూలు నగరంలోని శ్రీనివాసనగర్‌లో వరుసగా రెండు ఇళ్లలో చోరీలకు పాల్పడిన అంతర్రాష్ట్ర దొంగల ముఠాకు చెందిన ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి 15 తులాల బంగారు ఆభరణాలు, 20 తులాల వెండి ఆభరణాలతో పాటు నేరానికి ఉపయోగించిన క్వాలిస్ వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. హోసన్న మందిర్ సమీపంలోని శ్రీనివాసనగర్‌లో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ సమీపంలో నివాసముంటున్న సెకండ్ బెటాలియన్ హెడ్ కానిస్టేబుల్ మహేష్, ఆయన పక్కింట్లో నివసించే రిటైర్డ్ ఆర్ఎస్ఐ సుబ్బయ్య ఇళ్లలో ఆదివారం మధ్యాహ్నం చోరీ జరిగింది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో మధ్యాహ్నం 12 నుంచి 1 గంట మధ్య దొంగలు తాళాలు పగులగొట్టి లోపలికి ప్రవేశించి బీరువాలను ధ్వంసం చేశారు. సుమారు 28 తులాల బంగారం, 20 తులాల వెండి ఆభరణాలు, రూ.2 లక్షల నగదు అపహరించినట్లు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.
ఫిర్యాదుల మేరకు రెండు కేసులు నమోదు చేసిన పోలీసులు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు సీఐ విక్రమ్ సింహ ఆధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తు చేపట్టారు. ఎస్ఐ శ్రీనివాసులు, పోలీసు సిబ్బంది సుబ్బారాయుడు, మురళి, శ్రీనివాసులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు.
దర్యాప్తులో భాగంగా పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించడంతో పాటు ఇతర ఆధారాలను సేకరించిన పోలీసులు నిందితులను హైదరాబాద్‌కు చెందిన సర్ఫరాజ్, ఖుర్రం అలీ, షనవాజ్‌గా గుర్తించారు. వారి ఫోన్ డేటాపై నిఘా ఉంచిన పోలీసులు కర్నూలు ఔటర్ రింగ్‌రోడ్డులో వారి కదలికలను గుర్తించి అదుపులోకి తీసుకుని విచారించారు.



విచారణలో ముగ్గురూ ఆదివారం దొంగతనం చేసేందుకు కర్నూలుకు వచ్చినట్లు, నగర శివారు ప్రాంతాల్లో తిరుగుతూ ఇళ్లకు తాళాలు పగులగొట్టి రెండు ఇళ్లలో చోరీ చేసినట్లు వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు. చోరీ చేసిన ఆభరణాలను విక్రయించేందుకు బెంగళూరుకు వెళుతుండగా పోలీసులు వారిని పట్టుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కేసులో 15 తులాల బంగారు ఆభరణాలు, 20 తులాల వెండి ఆభరణాలతో పాటు నేరానికి ఉపయోగించిన క్వాలిస్ వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై సిద్దిపేట, అడ్డాకల్, రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఇప్పటికే 10కు పైగా దొంగతనం కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

## వివాహ వేడుకకు హాజరైన వైసీపీ రాష్ట్ర కార్యదర్శి భూమా కిషోర్ రెడ్డి





**ఆళ్లగడ్డ ఆగస్టు 27 రిపబ్లిక్ న్యూస్** హైదరాబాద్ లో జరిగిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కర్నూల్ జిల్లా అధ్యక్షులు ఎస్.వి. మోహన్ రెడ్డి కుమారుడి వివాహ కార్యక్రమంలో హాజరై వధూవరులను ఆశీర్వదించిన వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి భూమా కిషోర్ రెడ్డి

# రేణిగుంట రైల్వే స్టేషన్‌కు 164వ జన్మదిన వేడుకలు...

**రేణిగుంట ఆగష్టు :27(రిపబ్లిక్ న్యూస్ )**

రైల్వే మహోత్సవ కార్యక్రమంలో భాగంగా రేణిగుంట రైల్వే స్టేషన్ 164వ జన్మదిన వేడుకలను గురువారం రైల్వే స్టేషన్ ఆవరణంలో ఘనంగా నిర్వహించారు. గుంతకల్ డివిజనల్ రైల్వే మేనేజర్ (డీఆర్ఎం) చంద్రశేఖర్ గుప్తా ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.
డీఆర్ఎంకు ఆర్‌పీఎఫ్ సిబ్బంది కవాతుతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన జన్మదిన వేడుకలకు గుర్తుగా బెలూన్లను గాలిలోకి విడుదల చేశారు. కార్యక్రమం ప్రారంభంలో వందేమాతరం గీతాన్ని ఆలపించగా, ముగింపు సందర్భంగా జాతీయ గీతాన్ని ఆలపించారు.సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ కె. సత్యనారాయణ, డీవోఎం పూర్ణచంద్రరావు, సీనియర్ సీడీవో ప్రణయ్, చీఫ్ వెల్ఫేర్ ఇన్‌స్పెక్టర్ చెంచురెడ్డి, స్టేషన్ మేనేజర్ ఎం.శ్రీనివాసులు, వివిధ విభాగాల సూపర్‌వైజర్లు, సిబ్బంది, ఆర్‌పీఎఫ్, కమర్షియల్, ఎలక్ట్రికల్, టెలికాం విభాగాల ఉద్యోగులు సమిష్టిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.రేణిగుంటలోని పలు పాఠశాలల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని ఆహ్లాదపరిచారు. 164





ఏళ్ల రైల్వే చరిత్రను ప్రతిబింబించే పాత, కొత్త రైల్వే చిత్రాలను ఫ్లెక్సీల రూపంలో ప్రదర్శించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.రేణిగుంట రైల్వే పెన్షనర్స్ వెల్ఫేర్ ఫెడరేషన్ కార్యదర్శి జి. జయంత్ కుమార్ సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ, రేణిగుంట రైల్వే స్టేషన్ 164వ జన్మదిన వేడుకలను నిర్వహించిన డీఆర్ఎం, రైల్వే అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.
ఈ సందర్భంగా సీనియర్ పెన్షనర్లైన రిటైర్డ్ స్టేషన్ మాస్టర్ ఎం. ఆంజనేయులు, రిటైర్డ్ మెయిల్ గార్డు పి. శ్రీపతి, రిటైర్డ్ ప్యాసింజర్ గార్డు శ్రీ సి. గురుమూర్తి, రిటైర్డ్ షంటింగ్ మాస్టర్ ఎస్.కె. అల్లా బక్షు, రిటైర్డ్ లోకో పైలట్ పి. కృష్ణమనాయుడులను డీఆర్ఎం సన్మానించి మెమొంటోలు, పుష్పగుచ్ఛాలు అందజేశారు.
రిటైర్డ్ ఉద్యోగులు, ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న కార్మికులు, సూపర్‌వైజర్లు అందించిన సేవలను డీఆర్ఎం అభినందించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులకు కూడా మెమొంటోలు అందజేసి సత్కరించారు.ఈ కార్యక్రమంలో పెన్షనర్ అసోసియేషన్ చైర్మన్ ఎస్. హసన్ సాహెబ్, ఆర్. నగేష్, బి. రాజేంద్రన్, ఎం. అప్పారెడ్డి, ఆర్.ఎస్. జ్ఞానశేఖర్, పి. వెంకటేశ్వర్లు, ఇతర ఆఫీస్ బేరర్లు, పెద్ద సంఖ్యలో పెన్షనర్లు పాల్గొన్నారు.
రైల్వే అధికారులు, ఉద్యోగులు, పెన్షనర్లు, విద్యార్థుల సమిష్టి భాగస్వామ్యంతో రేణిగుంట రైల్వే స్టేషన్ 164వ జన్మదిన వేడుకలు విజయవంతంగా ముగిశాయి.

# ఏకల్ అభియాన్‌లో ఘనంగా రెండు రోజుల మాస వర్గ

**విద్యతో పాటు సంస్కారం, ఆరోగ్యం, సంస్కృతి మొదలైన వాటిపైన ఆచార్యులకు అవగాహన కార్యక్రమం**

**పత్తికొండ ఆగస్టు 27 (ప్రజా రిపబ్లిక్ న్యూస్):-**

ఏకల్ అభియాన్ లో భాగంగా ఆచార్యులకు రెండు రోజుల మాస వర్గ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అంచల్ అభియాన్ ప్రముఖ్ సుధాకర్ మరియు సంచ్ ప్రముఖ్ మునిస్వామి, ఆచార్యులు పాల్గొన్నారు. వారు ఈ సందర్భంగా గురించి మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడంతో పాటు వారిలో సంస్కారం, ఆరోగ్యం, సంస్కృతి పట్ల అవగాహన పెంపొందించడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు.
ఏకల అభియాన్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో విద్యా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో ఆచార్యులకు విద్యాబోధనలో అనుసరించాల్సిన పద్ధతులపై అవగాహన కల్పించారు.పిల్లల్లో మంచి విలువలు, క్రమశిక్షణ, సేవాభావం పెంపొందించే అంశాలను వివరించారు.ఆరోగ్య పరిరక్షణ, పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించే విధానాలను తెలియజేశారు.భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై పిల్లలకు అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని వివరించారు.ఆచార్యులు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తారని నిర్వాహకులు పేర్కొన్నారు.విద్యార్థుల్లో దేశభక్తి, సామాజిక బాధ్యత వంటి విలువలను పెంపొందించాలని సూచించారు.ఏకల్ అభియాన్ వివిధ ప్రాంతాల్లో విద్యా, సంస్కార కార్యక్రమాలను




నిర్వహిస్తోంది.గ్రామీణ ప్రాంతాల పిల్లలకు విద్య అందుబాటులోకి తీసుకురావడానికి ఏకల్ అభియాన్ కృషి చేస్తోందని తెలిపారు.రెండు రోజుల మాస వర్గలో ఆచార్యులకు వివిధ అంశాలపై శిక్షణ అందించారు.బోధనతో పాటు పిల్లల వ్యక్తిత్వ వికాసంపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు.విద్యార్థులతో స్నేహపూర్వకంగా మెలిగి వారి ప్రతిభను వెలికితీయాలని సూచించారు. పిల్లల్లో నైతిక విలువలను పెంపొందించేందుకు ఆచార్యులు కృషి చేయాలని తెలిపారు.సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు పరిచయం చేయడంలో ఆచార్యుల పాత్ర ముఖ్యమన్నారు. ఆరోగ్యకరమైన జీవన విధానంపై విద్యార్థులకు సరైన అవగాహన కల్పించాలని సూచించారు.విద్యార్థుల్లో పరిశుభ్రత, క్రమశిక్షణ వంటి మంచి అలవాట్లను పెంపొందించాలని తెలిపారు.వర్గ కార్యక్రమంలో పలు శిక్షణా కార్యక్రమాలు, చర్చలు నిర్వహించారు.ఆచార్యులు ఉత్సాహంగా పాల్గొని పలు విషయాలపై అవగాహన పొందారు.ఏకల అభియాన్ లక్ష్యాలు, కార్యక్రమాల గురించి నిర్వాహకులు వివరించారు.విద్య, సంస్కారం రెండూ సమాజ అభివృద్ధికి అవసరమని పేర్కొన్నారు.
గ్రామీణ ప్రాంతాల్లో విద్యా ప్రగతికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు.ఆచార్యుల శిక్షణ ద్వారా విద్యార్థులకు మరింత మెరుగైన మార్గదర్శకత్వం అందుతుందని తెలిపారు.సామాజిక సేవ, సహకారం, బాధ్యత వంటి అంశాలకు కార్యక్రమంలో ప్రాధాన్యత ఇచ్చారు.రెండు రోజుల మాస వర్గ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. అదేవిధంగా ఈ రెండు రోజుల మాస వర్గాలు ఆగస్టులో జరగవలసిన కార్యక్రమాల గురించి కూడా వివరించడం జరిగింది. ఆచార్యులు అందరూ కలిసి విద్యార్థులతో ఆగస్టు 15 కార్యక్రమం నిర్వహించినట్లు మరియు రక్షాబంధన్ మరియు వరలక్ష్మి వ్రతం మరియు సెప్టెంబర్ నెలలోనా ఉండే కార్యక్రమాల గురించి కూడా కృష్ణాష్టమి కూడా జరిపించాలని తెలియజేశారు కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఆచార్యులు, నిర్వాహకులకు అభినందనలు తెలిపారు.విద్యతో పాటు సంస్కారం, ఆరోగ్యం, సంస్కృతిని విద్యార్థులకు చేరువ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని నిర్వాహకులు తెలిపారు.

# జిల్లాలో వేరుశనగ విత్తన 100% సబ్సిడీ పంపిణీలో జరిగిన అవినీతి పైన సమగ్రమైన విచారణ జరిపి దోస్తులను శిక్షించాలి..

**దేవనకొండలో ఏపీ రైతు సంఘం (ఏఐకెఎస్) ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ కార్యాలయం ముందు ఆందోళన..**

**దేవనకొండ ఆగస్టు 27 (ప్రజా రిపబ్లిక్ న్యూస్):-**

జిల్లాలో సబ్సిడీ వేరుశనగ పంపిణీలో జరిగిన అవకతవకలు, అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని ఏపీ రైతు సంఘం (ఏఐకెఎస్) మండల నాయకులు రామాంజనేయులు వెంకటరాముడు డిమాండ్ చేశారు. గురువారం ఏపీ రైతు సంఘం (ఏఐకెఎస్) ఆధ్వర్యంలో దేవనకొండ వ్యవసాయ శాఖ కార్యాలయం ముందు రైతులతో కలిసి ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లాలో ఇంత పెద్ద మొత్తంలో వ్యవసాయ శాఖలో అవినీతి జరిగిన కూడా ఇంతవరకు ఎవరిపైన ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. రైతులకు సబ్సిడీపై ఇవ్వవలసిన విత్తనాలను అధికారులు అమ్ముకుంటే అడిగేవారు లేరన్నారు. కేంద్ర ప్రభుత్వం 100% సబ్సిడితో "విశిష్ట వేరుశనగ విత్తనాలను" రైతులకు ఉచితంగా ఇవ్వాలని తెలియజేసిందన్నారు. దీనిని దొంగ



చాటుగా అధికారులు అమ్ముకున్నారన్నారు. రైతులకు ఈ స్కీం వచ్చినట్లు గాని లేదా ఈ విధంగా ఇచ్చినట్లు గాని ప్రకటనల ద్వారా గాని లేదా మీడియా ద్వారా గాని వ్యవసాయ అధికారులు ఎవరికీ తెలియజేయలేదన్నారు. మండల స్థాయిలో, జిల్లా స్థాయిలో ఉన్న అధికారులు కుమ్మక్కై ఈ చర్యకు పూనుకున్నారన్నారు. దీనిపైన సమగ్రమైన విచారణ జరిపించాలని అవినీతి జరిగిందని వెలుగులోకి వచ్చిన విషయం బయటికి వచ్చినప్పటికీ కర్నూలు జిల్లా కలెక్టర్ కాంప్లెక్స్ లో ఇంత అన్యాయం జరుగుతున్నా కూడా దీనిని అడిగే వారు లేకుండా పోతున్నారని అన్నారు. సబ్సిడీలు, సంక్షేమ కార్యక్రమాలు, ఉచితాలు ఎన్ని వస్తున్నాయో ఎవరికీ తెలియకుండా, చెప్పకుండా గుట్టు చప్పుడు కాకుండా అమ్ముకుంటున్నారన్నారు. ఇంత తీవ్రమైన కరువు పరిస్థితుల్లో ఉన్నందువలన కేంద్ర ప్రభుత్వం 2025 వ సంవత్సరం ఖరీఫ్, రబీకి మరియు 2020 సంవత్సరం ఖరీఫ్ కు విత్తనాలు ఇస్తే వాటిని కూడా దొంగచాటుగా అమ్ముకున్నారన్నారు. తక్షణమే సమగ్రమైన విచారణ జరిపించాలన్నారు. ఈ సొమ్మును రికవరీ చేయాలన్నారు.నేరస్తులపై కేసులు నమోదు చేయాలన్నారు.అవకతవకలు పాల్పడినట్లు తేలిన వారిని సస్పెండ్ చేయాలన్నారు. జిల్లా స్థాయి అధికారులకు పంపి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను రంజింపజేసిన అష్టావధానం

**దేవనకొండ ఆగస్టు 27( ప్రజా రిపబ్లిక్ న్యూస్):-**

మండల కేంద్రమైన దేవనకొండ ఎఫ్ఆర్ హై స్కూల్ నిర్వహించిన అష్టావధానం విద్యార్థులు అలరింపజేసింది. గురువారం నాడు నిర్వహించిన అష్టావధానం సమావేశానికి వచ్చిన సభికులను ఎంతో రంజింపజేసింది. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన జనప్రియ ఏలూరు వెంకన్న కవి తన అధ్యక్ష ఉపన్యాసంతో విద్యార్థులను ఆకట్టుకున్నారు. ఈ సమావేశంల అష్టావధానం ప్రారంభానికి ముందు మండల విద్యాధికారులు ఉస్మాన్ భాష కే. నిర్మాణాదేవి జ్యోతి ప్రజ్వలన చేశారు. సాయి పోగుశృతి ప్రజ్ఞ ఏడవ తరగతి చదువుతున్న అమ్మాయి అష్టావధానం సభలో శాస్త్రీయ సంగీతంతో కూడిన నృత్య ప్రదర్శన చేసింది .ఇది విద్యార్థులను ఎంతో ఆకట్టుకుంది.అవధాని కళా రత్న ఆముదాల మురళి తన ప్రసంగముతో ఈనెల 29వ తేదీన తెలుగు భాషా దినోత్సవం గా గిడుగు రామమూర్తి జన్మదినోత్సవాన్ని జరుపుకుంటున్నామని అన్నారు. అందులో భాగంగా మనము రెండు రోజులు ముందుగానే తెలుగు భాషకు ఎనలేని కృషి చేసిన గిడుగు రామమూర్తి గురించి ఆయన చెప్పారు అష్టావధానం అనేటువంటి సాహిత్య ప్రక్రియ సంస్కృత భాషలోనూ తెలుగు భాషలోనూ మాత్రమే ఉందని ఇతర ఏ భాషల్లో కూడా ఇలాంటి అవగాహన ప్రక్రియ లేదని



ఆయన చెప్పారు. ఇలాంటి అష్టావధానాన్ని ఎఫ్ఆర్ స్కూల్లో నిర్వహించడం విద్యార్థులకు ఎంతో మేలు చేస్తుందని చెప్పారు. అష్టావధానం సభికులను విద్యార్థులను ఎంతో రంజింప చేస్తుందని అన్నారు. అవధాన సమావేశంలో వృక్షకులు సంధించిన బాణాలకు సరైన సమధానాలతో పాటు చలోక్తులు విసిరారు. నిశిదాక్షరి సవప్ప తన నిషిదాక్షం తోటే తన ప్రసంగాన్ని కొనసాగించారు. ఎం ఓంకారప్ప వర్ణన అవధానములో ఉన్నటువంటి వర్ణనను కొనసాగించారు ఆవల బసప్ప సమస్య పూరానాలను ఎలా ఆకట్టుకున్నది సబికులలో మెప్పించారు వ్యక్తాక్షరి పి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి ఉచ్చేరప్ప ,కరస్పాండెంట్ రఘునాథ్ అష్టావధానములో పాల్గొన్న అందరికీ పూల మాలలు వేసి, దుశ్యాలువలతో సత్కరించారు. తమ పాఠశాలలో కాకుండా ఇతర పాఠశాలలోని విద్యార్థులను కూడా అష్టావధాన సమావేశానికి రప్పించారు బసవరాజు వ్యక్తాక్షరితో అలరించారు .ఎన్ ప్రసాద్ ఆశువుతో కవిత్వంతో అలరించారు. శ్రీకృష్ణ పరబ్రహ్మ పురాణ పటణముతో అవధానిని ఎంతో మెప్పించారు భాస్కర్ అప్రస్తుత ప్రసంగంతో అటు విద్యార్థులను సబికులను ఎంతో రంజింపజేశారు. ప్రతి పాఠశాలలో కూడా ఇలాంటి అష్టావధానాలు నిర్వహించి విద్యార్థులను తెలుగు భాషా అవగాహన పెంచేందుకు ఎంతో ఉపకరిస్తాయని అవధాని ఆముదాల మురళి చెప్పారు ఈ సమావేశంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు

# పాలకవర్గం నాయకులకు రాఖీలు కట్టిన విద్యార్థినిలు





**మల్లాపూర్ ఆగష్టు 27 (రిపబ్లిక్ న్యూస్)**మల్లాపూర్ మండల కేంద్రంలో గురువారం మేజర్ గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ సభ జరిగింది. గ్రామ సభలో మల్లాపూర్ పంచాయతీ పాలకవర్గం సభ్యులకు మరియు నాయకులకు ఆదర్శ పాఠశాల విద్యార్థినులు ప్రిన్సిపాల్ భూమేశ్వర్ ఆధ్వర్యంలో రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్, ఉప సర్పంచ్ గడ్డం సోమ రెడ్డి మాట్లాడుతూ మల్లాపూర్ గ్రామస్తులందరికి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ దేవాలయాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు క్యాతం సురేష్ రెడ్డి, వార్డు సభ్యులు ముష్కరి రమేష్, అరికుప్పల చిన్న రాజం, ఎనుగంటి నరేష్,శనిగారపు లావణ్య -నరేష్, అల్లె లత -చంద్రయ్య, కదుర్క లక్ష్మి-రాజేందర్ , ఏనుగు లక్ష్మి,-ఏ.వి.ఆర్, వి.డి.సి ఉపాధ్యక్షులు గంగ నర్సయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాట్ల సోమయ్య,నాయకులు పూంద్ర లక్ష్మా రెడ్డి,పెద్దిరెడ్డి లక్ష్మణ్, ముద్దం శరత్ గౌడ్,బండి లింగ స్వామి గౌడ్,మిట్టపల్లి జీవన్ రెడ్డి,డబ్బ రమేష్ రెడ్డి, బుజ్జితల్లి మకిలి రాకేష్ సామాజిక కార్యకర్త ఏనుగు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేడు పాములపాడులో జిల్లా కలెక్టర్, ఎస్పీల ప్రత్యేక గ్రీవెన్సెస్ కార్యక్రమం:-తహసిల్దార్ జి.సుభద్రమ్మ

**గ్రీవెన్సెస్ కార్యక్రమం ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, ఆర్డిఓ వెంకట శివ**

**పాములపాడు ఆగస్టు 27 రిపబ్లిక్ న్యూస్:-**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం చేపట్టిన వన్ మంత్ -వన్ కాన్సిస్టెన్సీ కార్యక్రమంలో భాగంగా నేడు 28.08.2026 వ తేదీన నందికోట్కూరు నియోజక వర్గంలోని, పాములపాడు మరియు కొత్తపల్లి మండలాలని కలిపి పాములపాడులోని, మండల ప్రజా పరిషత్ (ఎంపీడీవో) కార్యాలయము ఆవరణలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కార్యక్రమం ఉదయం 10 గంటల నుండి నిర్వహించడం జరుగుతుందని తహసిల్దార్ జి.సుభద్రమ్మ తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో తహసిల్దార్ జి.సుభద్రమ్మ మాట్లాడుతూ ఈ గ్రీవెన్సెస్ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా, జిల్లా జాయింట్ కలెక్టర్, నందికోట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, జిల్లా ఎస్పీ- సునీల్ షెరాన్, ఆత్మకూరు ఆర్డీవో- వెంకట శివ, మరియు ఇతర అన్ని శాఖల జిల్లా అధికారులు, రెండు మండలాలకు సంభందించిన మండల స్థాయి అధికారులు, గ్రామ స్థాయి అధికారులు హాజరౌతారనీ తెలిపారు. కావున రెండు మండలాలకు సంభందించిన ప్రజలు వారి సమస్యలు ఏమైనా వుంటే అర్జీ రూపకంగా పి జి ఆర్ ఎస్ కార్యక్రమం నందు ఇచ్చుకోవాలని కోరారు.పాములపాడు ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించే పిజిఆర్ఎస్ కార్యక్రమ ఏర్పాట్లను ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, ఆర్డీవో వెంకట శివ, తహసిల్దార్ జి.సుభద్రమ్మ, రూరల్ సిఐ-ఎం.సురేష్ కుమార్ రెడ్డి, ఎస్సై,-పి.తిరుపాలు, డిటి పటాన్ బాబు, తదితర ప్రభుత్వ అధికారులు పరిశీలించారు.




# వేంపల్లి వెంకట్రాపేట జెడ్పీ పాఠశాల అభివృద్ధికి రూ.26 లక్షలు మంజూరు

**మల్లాపూర్ ఆగష్టు 27 (రిపబ్లిక్ న్యూస్)**

ఎన్నికల సమయంలో తాను ఇచ్చిన హామీ మేరకు వేంపల్లి వెంకట్రాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధి కోసం మా బీజేపీ ఎంపీని కలిసి విన్నవించినట్లు వేంపల్లి గ్రామ సర్పంచ్ గుగ్లావత్ రాజేందర్ తెలిపారు.సర్పంచ్ విజ్ఞప్తికి స్పందించిన గౌరవనీయ ఎంపీ పాఠశాల అభివృద్ధి కోసం రూ.26 లక్షల నిధులను మంజూరు చేయడం పట్ల గ్రామ ప్రజలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.పాఠశాలలో మౌలిక వసతుల అభివృద్ధికి ఈ నిధులు ఎంతగానో ఉపయోగపడతాయని, విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు దోహదపడతాయని గ్రామ ప్రజలు పేర్కొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ గుగ్లావత్ రాజేందర్ మాట్లాడుతూ
పాఠశాల అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన గౌరవనీయ ఎంపీకి పాఠశాల విద్యార్థులు, గ్రామ ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు



# ప్రమాద బాధిత కుటుంబానికి రూ.50 వేల చేయూత



**అనంతపురం క్రైమ్, ఆగస్టు 27,(రిపబ్లిక్ న్యూస్):**

రోడ్డు ప్రమాదంలో కుటుంబ పెద్దను కోల్పోయిన బాధిత కుటుంబానికి డీసీఎంఎస్ చైర్మన్, కనగానపల్లి టీడీపీ నేత నెట్టెం వెంకటేష్ ఆర్థిక చేయూత అందించారు. రోడ్డు గార్డియన్స్ ఫౌండేషన్ ఇండియా సహకారంతో రూ.50 వేల ఆర్థిక సాయాన్ని గురువారం అనంతపురంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.రామగిరి మండలం అక్కంపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాసులు (41) ఇటీవల కనగానపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబానికి ఆసరాగా ఉన్న వ్యక్తిని కోల్పోవడంతో ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఫౌండేషన్ తరఫున ఆర్థిక సాయం అందించారు.ఈ సందర్భంగా నెట్టెం వెంకటేష్ మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, ఆర్‌సీ, బీమా పత్రాలను కలిగి ఉండాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి ప్రయాణించాలని కోరారు. రోడ్డు ప్రమాదాలు అనుకోకుండా సంభవించినప్పటికీ వాహనానికి బీమా ఉండటం వల్ల ప్రమాదంలో మృతి చెందిన లేదా గాయపడిన వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా లభిస్తుందని తెలిపారు. బాధిత కుటుంబాలు రోడ్డుప్రమాదం అనంతరం అనాథలుగా మిగిలిపోకుండా బీమా రక్షణ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. రోడ్డు గార్డియన్స్ ఫౌండేషన్ ఇండియా ప్రతినిధి శివ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారు మెరుగైన వైద్యం కోసం తమ సంస్థను సంప్రదించవచ్చని తెలిపారు. బెంగళూరు, కర్నూలులోని కార్పొరేట్ ఆసుపత్రుల్లో అవసరమైన వైద్య చికిత్స అందించేందుకు సంస్థ తరఫున సహకారం అందిస్తామని చెప్పారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No. 2023/87888



# రేగుంట గ్రామంలో ఓటర్ల అవగాహన గ్రామసభ

**మల్లాపూర్ ఆగస్టు 27 (రిపబ్లిక్ న్యూస్)**




ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా సవరించిన ఓటర్ల జాబితాలో వచ్చిన తప్పులు, అభ్యంతరాలు మరియు సవరణలపై అవగాహన కల్పించేందుకు రేగుంట గ్రామపంచాయతీ కార్యాలయంలో ఈరోజు గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ గ్రామసభలో గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్ పాలకవర్గం, గ్రామ ప్రజలు, బిఎల్ఓ, బిఎల్ఎ లు పాల్గొని ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై చర్చించడం జరిగింది.

ప్రతి అర్హుడి ఓటు హక్కు సక్రమంగా నమోదయ్యేలా ప్రజలు ఈ ప్రక్రియపై అవగాహన కలిగి, ఓటర్లు తమ వివరాలను సరిచూసుకొనిఅవసరమైన సవరణలు చేసుకోవాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తీట్ల లహరి రాజేష్, ఉపసర్పంచ్ గనవేని నందిని మల్లేష్, కార్యదర్శి వినీత, కారోబార్ సుధాకర్, వార్డు సభ్యులు బాస రాజరెడ్డి, కలసాని రాజన్న, మహమ్మద్ బషీర్, కత్తి నరేష్, బొల్లారపు పుష్ప, బొల్లారపు లక్ష్మి, బైర లక్ష్మి, బైర నర్సు, బిఎల్ఓ లు ఉత్కం శోభ, బైర రాజమ్మ, బిఎల్ఎ లు, బండారి వెంకటేష్, సురకంటి తిరుపతి రెడ్డి, తీట్ల రాజేష్, తదితరులు పాల్గొన్నారు

## రాయికల్ సాధన ఇంగ్లీష్ మీడియం స్కూల్లో
# ఘనంగా రక్షాబంధన్ ఉత్సవాలు





**రాయికల్ మండలం ఆగస్టు,27( రిపబ్లిక్ న్యూస్)**జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని సాధన ఇంగ్లీష్ మీడియం స్కూల్లో రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారుఈ సందర్భంగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని రాఖీలు కట్టుకుని సోదరభావాన్ని చాటుకున్నారు. రక్షాబంధన్ పండుగ యొక్క విశిష్టత, అన్నాచెల్లెళ్ల అనుబంధం, ప్రేమానురాగాల గురించి విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. విద్యార్థుల సృజనాత్మకతను పాఠశాల యాజమాన్యం అభినందించింది.

# రాయికల్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఘనంగా రక్షాబంధన్ ఉత్సవాలు

**రాయికల్ మండలం ఆగస్టు,27( రిపబ్లిక్ న్యూస్)**



జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారుఈ సందర్భంగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని రాఖీలు కట్టుకుని సోదరభావాన్ని చాటుకున్నారు. విద్యార్థులు ప్రత్యేకంగా రాఖీ ఆకారంలో కూర్చొని అందరినీ ఆకట్టుకున్నారు. ఈ దృశ్యం పాఠశాల ఆవరణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రక్షాబంధన్ పండుగ యొక్క విశిష్టత, అన్నాచెల్లెళ్ల అనుబంధం, ప్రేమానురాగాల గురించి విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. విద్యార్థుల సృజనాత్మకతను పాఠశాల యాజమాన్యం అభినందించింది.

## కుమ్మర్ పెల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు కడుకుంట్ల అభయ రాజ్ సింగపూర్ పర్యటన కు ఎంపిక చేసిన రాష్ట్ర ప్రభుత్వం

**రాయికల్ మండలం ఆగస్టు,27( రిపబ్లిక్ న్యూస్)**



జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కుమ్మరపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు కడకుంట్ల అభయ రాజ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న విదేశీ విద్య అధ్యాయానానికి సింగపూర్ దేశ పర్యటనకు ఎంపిక కావడం జరిగింది సెప్టెంబర్ 19 నుండి 26 వరకు జరిగే ఈ పర్యటనలో ఆ దేశంలో నిర్వహిస్తున్న ఉత్తమ బోధన విధానాలు పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్నారు

ఈ సందర్భంగా అభయరాజును జిల్లా విద్యాధికారి రాము రాయికల్ మండల విద్యాధికారి రాఘవులు మండల ఉపాధ్యాయులు అలాగే కుమ్మరపల్లి గ్రామ సర్పంచ్ గుమ్మడి సంతోష్ ఇద్దం నవీన్ రెడ్డి అభినందించారు

# రాయికల్ తెల్ల విశాల్ ప్రమాదవశాత్తు మరణించగా వారి కుటుంబానికి అంత్యక్రియల నిమిత్తం.

**-పదివేల రూపాయల ఆర్థిక సాయం అందించిన బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి జీవన్ రెడ్డి**



**రాయికల్ మండలం ఆగస్టు,27( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో ఎనిమిదో వార్డు వడ్డెర కాలానికి చెందిన తెల్ల విశాల్ ప్రమాదవ సత్తు గోడ కూలి మరణించగా రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి జీవన్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు అంతక్రియల ఖర్చు నిమిత్తం 10,000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు జీవన్ రెడ్డి అలాగే మండలంలోని అనారోగ్యంతో ఉన్న వారిని పలు గ్రామాల్లో మరణించిన వారి కుటుంబాల సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు వెంట రాయికల్ విశ్వశాంతి ప్రిన్సిపాల్ మచ్చ గంగాధర్ బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు ముఖ్య నాయకులు వేశీటవున్నారు

## మహితాపూర్ లో ఘనంగా శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామివారి
# సప్తతి తిరునక్షత్ర శ్రీరామ హృదయ కలశ యాత్ర...

**-సర్పంచ్ తలారి నాగమణిరాజేష్, ఉపసర్పంచ్ దొంగ ప్రణయ్ రెడ్డి...**





**రాయికల్ మండలం ఆగస్టు 27 ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మహితాపూర్ గ్రామంలో శనివారం శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి సప్తతి తిరునక్షత్ర శ్రీరామ హృదయ కలశ యాత్ర సర్పంచ్ తలారి నాగమణిరాజేష్, ఉపసర్పంచ్, దొంగ ప్రణయ్ రెడ్డి, వార్డు సభ్యులు,లింగంపల్లి లక్ష్మణ్, బొమ్మెన లక్ష్మి, ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు సంగ మల్లయ్య యాదవ్ లు ఘనంగా నిర్వహించారు సర్పంచ్ కు శ్రీరామ కలశం, ఉపసర్పంచ్ కు శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామివారి చిత్రపటాన్ని అర్చకులు క్యాసనూరి జగదీశ్వర్, వికాస తరంగిణి బాధ్యులు వేల్పుల స్వామి యాదవ్ లు అందజేశారు

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని, సమృద్ధిగా వర్షాలు కురవాలని, ధర్మబద్ధమైన కోరికలు నెరవేరాలని, లోక కళ్యాణం జరుగాలనీ, దేశద్రోహులు, విదేశీ విద్రోహుల నుండి ధర్మం ధర్మపాలకులు రక్షించబడాలని, శ్రీరామ తత్వం నామము ద్వారా దేశానికి ధర్మానికి శ్రీరామ రక్ష కై కొనసాగుతున్న శ్రీరామ హృదయ కలశ యాత్ర మహితాపూర్ కు రావడం అదృష్టమని అన్నారు. అర్చకులు ప్రత్యేక పూజలు చేయించి, కలశంలో శ్రీరామ అనిపిస్తూ అక్షింతలు వేయించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమం లో మామిడిపెల్లి గంగారాజం, కొయ్యడి సదాశివ్ రెడ్డి, బొమ్మెన బాపు, బొమ్మెన నరేష్ భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రాయికల్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మదర్ తెరిసా జన్మదినం సందర్భంగా ఆశా వర్కర్లను
# సన్మానించిన రాయికల్ మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమాన్లు

**రాయికల్ మండలం ఆగస్టు 27( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా మండల కేంద్రమైన రాయికల్ పట్టణంలో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మానవతమూర్తి మదర్ తెరిసా జన్మదినం సందర్భంగా ఆశా వర్కర్లను ఘనంగా రాయికల్ మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమాన్లు సన్మానించారు ఈ సందర్భంగా మోర హనుమాన్లు మాట్లాడుతూ గొప్ప మానవతమూర్తి మదర్ తెరిసా జన్మదినశీ జరుపుకోవడం శుభసూచకం ఆమె సేవలు ఎంతో పేదరికం నిర్మూలించిందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షుడు వాసం ప్రసాద్ మాట్లాడుతూ మదర్ తెరిసా మానవతమూర్తి అనాధలకు అనారోగ్యంగా నిరాశరాయులకు ఉన్నవారికి మరియు కుష్టి రోగులకు ఆమె జీవితాన్ని అంకితం చేశారు





కులమత బేధం లేకుండా మనిషిలో మానవత్వాన్ని చూసి సేవ చేశారు అలాగే అదే స్ఫూర్తితో ఆశా వర్కర్లు పట్టణ గ్రామాలలో పిల్లలకు వృద్ధులకు గర్భిణులకు పేదలకు వృద్ధులకు ఆరోగ్య అవగాహన కల్పించడం ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలు ప్రజలకు చేరవేయడం ఎన్నో బాధ్యతలు నిర్వహిస్తున్నారు ఈ కార్యక్రమంలో చార్టెడ్ ప్రెసిడెంట్ మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమాన్లు, సెక్రెటరీ కనపర్తి శ్రీనివాస్, ట్రెజరర్ సుధవేని మురళి గౌడ్, మ్యకేల రమేష్ మచ్చశేఖర్, రాంప్రసాద్, దాసరి గంగాధర్, సంకోజు అశోక్,పులి రమేష్ కౌన్సిలర్ పల్లికొండ గంగాధర్ సామల్ల సత్యనారాయణ పూర్వ మహేష్ ఎద్దశీడి దివాకర్ ఆశ వర్కర్లు పాల్గొన్నారు

# రెడ్డివారిపల్లెలో సీతా రాముల ఆలయ నిర్మాణ స్థలం పరిశీలన.

## రామిరెడ్డి ధ్వజారెడ్డి.

**రైల్వే కోడూరు ఆగస్టు 27 రిపబ్లిక్ న్యూస్.**
రైల్వే కోడూరు మండలం రెడ్డివారిపల్లె గ్రామంలో సాయంత్రం శ్రీరాములువారి ఆలయ నిర్మాణానికి ప్రతిపాదించిన స్థలాన్ని వైఎస్ఆర్సిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ రామిరెడ్డి ధ్వజారెడ్డి గురువారం పరిశీలించారు. ఆలయ నిర్మాణానికి సంబంధించిన వివరాలను గ్రామస్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీతా రాములువారి ఆలయ నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తూ, ఆలయ నిర్మాణం కోసం కృషి చేస్తానని రామిరెడ్డి ధ్వజారెడ్డి గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఆలయం నిర్మాణం ద్వారా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం మరింత పెంపొందుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు హరి కృష్ణా రెడ్డి, దార్ల చంద్రశేఖర్, బై శంకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఆనంద్ యాదవ్,కృష్ణ రెడ్డి, ప్రసాద్,రమణ రెడ్డి, హరి , నాగరాజు,మరియు గ్రామస్తులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనారు.









**నూతన వధూవరులను ఆశీర్వదించిన ధ్వజా రెడ్డి.**
రాజంపేట తోట కన్వెన్షన్ లో జరిగే మేడ మనోహర్ రెడ్డి కుమార్తె వివాహ నికి రైల్వే కోడూరు వైస్ ఎంపీపీ వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడు రామిరెడ్డి ధ్వజారెడ్డి పాల్గొని వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు కార్యక్రమంలో బత్తిన శివారెడ్డి ఈశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ హరికృష్ణ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆర్ వి రమణ, ఆనంద యాదవ్, మల్లు కృష్ణారెడ్డి, జయశంకర్ రెడ్డి, రమణారెడ్డి, ప్రసాద్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మిశ్రమ, అంతర పంటల సాగును ప్రోత్సహించాలి

## పీఎండీఎస్ అమలులో క్షేత్రస్థాయి పర్యవేక్షణ పెంచాలి: కలెక్టర్ డా. ఏ. సిరి

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 27)**
జిల్లాలో ఒకే పంట సాగు విధానాన్ని తగ్గించి మిశ్రమ, అంతర పంటల సాగును విస్తృతంగా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి వ్యవసాయ, ఉద్యాన, అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు. పీఎండీఎస్ అమలు, డ్రిప్ ఇరిగేషన్ కవరేజ్, బీడు భూముల వినియోగం, పంటల సాగు తదితర అంశాలపై క్షేత్రస్థాయి పర్యవేక్షణను మరింత పటిష్టం చేయాలని సూచించారు.

కలెక్టరేట్ నుంచి సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో వ్యవసాయ రంగ అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. నిర్దేశించిన లక్ష్యాల మేరకు పీఎండీఎస్, అంతర పంటల సాగు సాధించాలని, అధికారులు సమర్పించే గణాంకాలు కాగితాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులను ప్రతిబింబించాలని స్పష్టం చేశారు.

అన్ని మండలాల అధికారులు క్రమం తప్పకుండా క్షేత్రస్థాయి పర్యటనలు నిర్వహించి పీఎండీఎస్ అమలు, పంటల పరిస్థితి, అంతర పంటల సాగు, రైతుల స్పందనపై వాస్తవ సమాచారాన్ని అందించాలని ఆదేశించారు. సపోటా, అరటి వంటి ఉద్యాన పంటలు సాగవుతున్న ప్రాంతాల్లోనూ పీఎండీఎస్ అమలు పరిస్థితిని పరిశీలించాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మోనోక్రాపింగ్‌ను తగ్గిస్తూ మిల్లెట్స్, పప్పుధాన్యాలు, నూనెగింజల వంటి అంతర పంటల సాగును ప్రోత్సహించడం వల్ల జిల్లాలో గణనీయమైన మార్పు కనిపిస్తోందని వ్యవసాయ శాఖ అధికారులు కలెక్టర్‌కు వివరించారు. కొర్ర, జొన్న, సజ్జ, నువ్వులు, ఆవాలు, కందులు, పెసలు, ఉలవలు, అలసందలు తదితర పంటలను రైతులు సాగు చేస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా పత్తి సాగు అధికంగా ఉన్న ప్రాంతాల్లో కందులు, జొన్నలు, సజ్జలు, కొర్రలు, ఇతర పప్పుధాన్యాలను అంతర పంటలుగా ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు. డ్రిప్ ఇరిగేషన్ కవరేజ్‌పై ఉద్యాన శాఖ, ఏపీఎంఐపీ అధికారులతో ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. గత పది రోజుల్లో నమోదైన అదనపు కవరేజ్, మండలాల వారీ పురోగతిని పరిశీలించి తక్కువ పురోగతి ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అందుబాటులో ఉన్న దరఖాస్తులను వేగంగా పరిష్కరించి తదుపరి సమీక్ష నాటికి మెరుగైన పురోగతి సాధించాలని సూచించారు.






ప్రతి మండలంలో మొత్తం సాగు విస్తీర్ణం, పీఎండీఎస్ కింద కవరైన విస్తీర్ణం, అంతర పంటల సాగు, పంటల మొలకెత్తిన పరిస్థితి, రైతుల స్పందన తదితర వివరాలను అధికారులు సమగ్రంగా సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా రైతులు నష్టపోకుండా పంటల బీమా నమోదుతో పాటు క్షేత్రస్థాయి పరిశీలనపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

వర్షాధార ప్రాంతాల్లో రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై ముందస్తు అవగాహన కల్పించాలని, వచ్చే వ్యవసాయ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని ఇప్పటి నుంచే సరైన పంట ప్రణాళిక, మిశ్రమఅంతర పంటల సాగు, నీటి సంరక్షణ పద్ధతులపై విస్తృత ప్రచారం నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. పీఎండీఎస్, అంతర పంటల సాగు ద్వారా రైతులకు అదనపు ఆదాయం కల్పించే అవకాశాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని అధికారులను ఆదేశించారు. టెలికాన్ఫరెన్స్‌లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి, ఉద్యాన శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రాజా కృష్ణారెడ్డి, ఏపీఎంఐపీ పీడీ శ్రీనివాసులు, పశువర్ధక శాఖ అధికారి డాక్టర్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# గోస్పాడు మండలం, దీబగుంట్ల గ్రామం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలి : జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా**





**నంద్యాల బ్యూరో, ఆగస్టు 27 (రిపబ్లిక్ న్యూస్).**
ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలనీ జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా గురువారం క్షేత్రస్థాయి సందర్శనలో భాగంగా గోస్పాడు మండలం, దీబగుంట్ల గ్రామం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆకస్మికంగా తనిఖీ చేసి ఆరోగ్య కేంద్రం పనితీరు, అందుతున్న వైద్య సేవలు, మౌలిక వసతులను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందితో సమీక్ష నిర్వహించి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తీసుకుంటున్న చర్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో అమలవుతున్న వివిధ జాతీయ, రాష్ట్ర ఆరోగ్య కార్యక్రమాల పురోగతిని వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య శాఖ నిర్దేశించిన 21 కీలక పనితీరు సూచికల (21 ఇండికేటర్స్) ఆధారంగా మెరుగైన ర్యాంకింగ్ సాధించేలా సిబ్బందితో సమన్వయం చేసుకొని పనిచేయాలని సూచించారు. కేపీఐకు సంబంధించి ఏఎన్ఎంలకు అవసరమైన శిక్షణ అందించి, క్షేత్రస్థాయిలో ఆరోగ్య సేవలను మరింత వేగవంతంగా, సమర్థవంతంగా అందించాలని వైద్య అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న పాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనంలో వసతులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులు కొనసాగుతున్న లినేపథ్యంలో, కొత్త భవనం పూర్తయ్యే వరకు రోగులకు వైద్య సిబ్బంది ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాత్కాలికంగా స్థానిక సచివాలయ భవనంలోకి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను మార్చేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం ప్రాథమిక చికిత్స కోసం ఒక బెడ్ అందుబాటులో ఉందని, పగటిపూట వచ్చే రోగులకు అవసరమైన చికిత్సతో పాటు అత్యవసర మందులు అందించి వైద్యుల పర్యవేక్షణలో సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. నూతన భవనం పూర్తయిన అనంతరం 6 పడకల సదుపాయం అందుబాటులోకి రానుందని వెల్లడించారు. లిరోగులకు అవసరమైన అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయనీ వైద్య అధికారులు తెలిపారు. మందుల నిల్వ కోసం ప్రత్యేక గదిని కేటాయించినట్లు తెలిపారు. ప్రస్తుతం భవన వసతుల పరిమితుల కారణంగా ప్రసవ సేవలు మినహా మిగిలిన వైద్య సేవలను నిరంతరాయంగా అందిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గోవర్ధన్ రెడ్డితో పాటు పీహెచ్సీసిబ్బంది, ఏఎన్ఎంలు, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# గోస్పాడు మండలం, జిల్లెల గ్రామం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**రోగులకు సకాలంలో నాణ్యమైన వైద్య సేవలు అందించాలి : జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా**





**నంద్యాల బ్యూరో, ఆగస్టు 27 (రిపబ్లిక్ న్యూస్).**
గోస్పాడు మండలం, జిల్లెల గ్రామం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించి, రోగులకు సకాలంలో నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా తెలిపారు. అవుట్ పేషెంట్, ఇన్ పేషెంట్ విభాగాలతో పాటు ల్యాబ్‌ను పరిశీలించారు. ల్యాబ్‌లో అందుబాటులో ఉన్న సదుపాయాలను తనిఖీ చేయడంతో పాటు, రోగుల హిమోగ్లోబిన్ శాతాన్ని స్వయంగా పరీక్ష చేయించి, సంబంధిత వివరాలను వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పి.హెచ్.సి.లో వైద్య సేవలకు సంబంధించిన వివరాలను ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్స్ (ఈ హెచ్ ఆర్) ద్వారా ఏ విధంగా నమోదు చేస్తున్నారో సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య శాఖ నిర్దేశించిన 21 కీలక పనితీరు సూచికలు (కేపీఐఎస్) సాధనలో పురోగతిపై సమీక్షించారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో జిల్లా కలెక్టర్ స్వయంగా మాట్లాడి, వారికి అందుతున్న వైద్య సేవలు, ఉచిత మందుల పంపిణీ తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక కేంద్రంలో ఉచిత వైద్యం, మందుల పంపిణీ సంతృప్తికరంగా కొనసాగుతున్నందుకు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ టి. వెంకటేశ్వర్లు, డాక్టర్ కే.సి. శ్రీనివాసులు, సూపర్‌వైజర్ సుబ్బారెడ్డి, స్టాఫ్ నర్స్ శశికళ, ల్యాబ్ టెక్నీషియన్‌తో పాటు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## "వన్ మంత్ - ఫోర్ విజిట్" కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహణ

**పాములపాడు, కొత్తపల్లి మండలాలకు సంబంధించి 28 వ తేదీన ప్రజా సమస్యల పరిష్కార వేదిక : జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా**



**నంద్యాల బ్యూరో, ఆగస్టు 27 (రిపబ్లిక్ న్యూస్).**
జిల్లా పరిపాలన ప్రజలకు మరింత చేరువ కావడం, స్థానిక సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించడం లక్ష్యంగా చేపట్టిన "వన్ మంత్ - ఫోర్ విజిట్" కార్యక్రమంలో భాగంగా 28 వ తేదీన నందికొట్కూరు నియోజకవర్గంలోని పాములపాడు, కొత్తపల్లె మండలాలకు సంబంధించిన ( పిజిఆర్ఎస్) ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం పాములపాడు ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పాములపాడు ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించే పిజిఆర్ఎస్ కార్యక్రమంలో నందికొట్కూరు ఎమ్మెల్యే జి. జయసూర్య తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన అర్జీలను స్వీకరించి, సంబంధిత శాఖల ద్వారా తక్షణ పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు హాజరై ప్రజల సమస్యలను నేరుగా పరిశీలించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటారని కలెక్టర్ తెలిపారు. నందికొట్కూరు నియోజకవర్గ పరిధిలోని పాములపాడు, కొత్తపల్లి మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా తెలిపారు.

# రీసర్వే ప్రక్రియను వేగవంతం చేయాలి

**పెండింగ్ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి -జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్**





**నంద్యాల బ్యూరో, ఆగస్టు, 27 (రిపబ్లిక్ న్యూస్).**
జిల్లాలో రీసర్వే ప్రక్రియను వేగవంతం చేసి, రెవెన్యూ సేవలను మరింత సమర్థవంతంగా ప్రజలకు అందించేందుకు సంబంధిత అధికారులతో జాయింట్ కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. గురువారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు 22-ఏ జాబితా సవరణలు, రీ సర్వే, డిజిటల్ పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ, రెవెన్యూ రికార్డుల డిజిటలైజేషన్, మ్యుటేషన్, తదితర అంశాలపై జాయింట్ కలెక్టర్ ఆర్డీవోలు, తాసిల్దారులు, సర్వే అధికారులతో సమీక్షించారు. సమావేశంలో ఆర్డీవోలు, తహశీల్దార్లు, మండల సర్వేయర్లు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా రీసర్వే, ఫోర్టింగ్‌కు సంబంధించిన పెండింగ్ పనులు, 5వ విడత రీసర్వేలో గ్రౌండ్ ట్రూథింగ్ డిఎల్ఆర్ పనుల పురోగతి తదితర అంశాలపై జాయింట్ కలెక్టర్ సమగ్రంగా సమీక్షించారు. రీసర్వే, సంబంధించిన పెండింగ్ పనులన్నింటినీ గడువులోగా పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. మండలాల వారీగా పెండింగ్ పనులను గుర్తించి, వాటిని త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. 5వ విడత రీసర్వేలో భాగంగా గ్రౌండ్ ట్రూథింగ్ పనులను ఆగస్టు 31 నాటికి పూర్తి స్థాయిలో ముగించాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో సర్వే ప్రక్రియను వేగవంతం చేసి, నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని సూచించారు. నిలిచిపోయిన డిఎల్ఆర్ పనులన్నింటినీ వారం రోజుల్లోగా పూర్తి చేయాలని తెలిపారు. ప్రతి మండలంలో పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. డిఫెక్టెడ్ గ్రామాల్లో రీసర్వే ప్రక్రియను వేగవంతం చేసేందుకు తహశీల్దార్లు, మండల సర్వేయర్లకు వర్చువల్ విధానంలో ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. రీసర్వే ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలు, సాంకేతిక అంశాలపై ఈ కార్యక్రమంలో అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. లిరీసర్వే ప్రక్రియలో అధికారులు, సిబ్బందికి ఏవైనా సమస్యలు లేదా సందేహాలు ఉంటే వాటిని పెండింగ్‌లో ఉంచకుండా సంబంధిత ఉన్నతాధికారులను వ్యక్తిగతంగా కలిసి స్పష్టత తీసుకోవాలని అన్నారు. మండల స్థాయి నుంచే రీసర్వే ప్రక్రియను మరింత సులభతరం ( స్ట్రీమ్ లైన్) చేసి, నివేదికలు, ఫైళ్లను ఎలాంటి జాప్యం లేకుండా సంబంధిత డైరెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్‌కు త్వరితగతిన పంపేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రీసర్వే ప్రక్రియలో నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు.

# రాయలసీమలో దాహంతో అలమటించే పరిస్థితులు సృష్టించవద్దు

**శ్రీశైలం నుంచి నాగార్జునసాగర్‌కు నీటి తరలింపును తక్షణమే నిలిపివేయాలి.**

**---రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి డిమాండ్**



**నంద్యాల ఆగస్టు 27( రిపబ్లిక్ న్యూస్) :**
ఉమ్మడి కర్నూలు జిల్లా ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్‌ను గురువారం కలిసి రాయలసీమ జల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించిన రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి, ప్రస్తుత నీటి పరిస్థితిని ప్రభుత్వం దృష్టికి తక్షణమే తీసుకెళ్లి, రాయలసీమ నీటి భద్రతకు అత్యవసర చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వాల నిర్లక్ష్యం, నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న నీటి నిర్వహణ కారణంగా రాయలసీమతో పాటు రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర నీటి ఎద్దడి పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

**శ్రీశైలం నుంచి నాగార్జునసాగర్‌కు నీటి తరలింపు ఆపాలి**
ప్రస్తుతం రాయలసీమలో తాగునీరు, ఆరుతడి పంటలకు నీటి భద్రత అత్యంత కీలకంగా ఉన్న నేపథ్యంలో, శ్రీశైలం జలాశయం నుంచి నాగార్జునసాగర్‌కు, అలాగే విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ద్వారా నీటి తరలింపును తక్షణమే నిలిపివేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
శ్రీశైలం జలాశయంలోని నీటిని రాయలసీమ అవసరాలకు ముందుగా భద్రపరచాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. రాయలసీమకు అవసరమైన సాగునీటి ప్రాజెక్టులు పూర్తికాకపోవడం, రిజర్వాయర్లలో తగినంత నీటి నిల్వలు లేకపోవడం వల్ల ఈ ప్రాంతం ఇప్పటికే తీవ్రమైన కరువు పరిస్థితులను ఎదుర్కొంటోందని తెలిపారు.
శ్రీశైలం నుంచి తెలంగాణలోని విద్యుత్ కేంద్రాల ద్వారా నాగార్జునసాగర్‌కు చేరే నీటిని ఉభయ రాష్ట్రాలు వినియోగించుకుంటాయని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొనడం, రాయలసీమ అవసరాలను పరిగణనలోకి తీసుకోని ప్రభుత్వ అనాలోచిత నీటి నిర్వహణ విధానాన్ని స్పష్టం చేస్తోందని బొజ్జా దశరథరామిరెడ్డి విమర్శించారు.

**అవసరానికి మించి నాగార్జునసాగర్‌కు నీటి తరలింపు**
ఎల్‌నినో ప్రభావంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా మారిన నేపథ్యంలో, అక్టోబర్ 2026 వరకు ప్రధానంగా తాగునీటి అవసరాల కోసం మాత్రమే నీటిని వినియోగించుకోవాలని నిర్ణయించిన విషయం తెలిసిందే.
ఈ నేపథ్యంలో అక్టోబర్ నెల వరకు ఆంధ్రప్రదేశ్ తన తాగునీటి అవసరాల కోసం సుమారు 47 టీఎంసీల నీటికి కె ఆర్ ఎం బి కి ఇండెంట్ ఇచ్చింది. అందులో నాగార్జునసాగర్‌కు తరలించాల్సిన నీటి పరిమాణం సుమారు 14 టీఎంసీలుగా పేర్కొనబడింది.
అదేవిధంగా తెలంగాణ వాటా కింద నాగార్జునసాగర్‌కు వెళ్లే నీటిని కలుపుకుంటే, రెండు రాష్ట్రాల అవసరాల మేరకు సుమారు 25 నుంచి 26 టీఎంసీల పరిధిలోనే నీటి తరలింపు ఉండాల్సి ఉంటుందని ఆయన తెలిపారు.అయితే ఇప్పటికే శ్రీశైలం జలాశయం నుంచి సుమారు 53 టీఎంసీల నీరు నాగార్జునసాగర్‌కు తరలించబడినట్లు ఆయన పేర్కొన్నారు."రాయలసీమకు నీటి నిల్వలను కాపాడాల్సిన సమయంలో, అవసరానికి మించి శ్రీశైలం జలాశయాన్ని ఖాళీ చేయడం భవిష్యత్తులో తీవ్ర తాగునీటి సంక్షోభానికి దారితీస్తుంది. పరిస్థితి ఇలాగే కొనసాగితే తాగునీటి కోసం ప్రజలు అల్లాడే పరిస్థితి ఏర్పడి, చివరకు ప్రాణనష్టం సంభవించే ప్రమాదం ఉంది. ప్రభుత్వం ఈ ప్రమాదాన్ని ఇప్పటికైనా గుర్తించాలి" అని బొజ్జా దశరథరామిరెడ్డి హెచ్చరించారు.

**గత ఏడాది నీటిని కాపాడి ఉంటే పరిస్థితి భిన్నంగా ఉండేది**
గత ఏడాది శ్రీశైలం జలాశయానికి వచ్చిన నీటిని క్యారీ ఓవర్ నిల్వగా భద్రపరిచి ఉంటే, ఈ ఏడాది వచ్చిన నీటితో కలిపి సుమారు 350400 టీఎంసీల నీటిని సమర్థవంతంగా నియంత్రించుకుని, రాయలసీమతో పాటు రాష్ట్ర అవసరాలను మెరుగ్గా తీర్చే అవకాశం ఉండేదని ఆయన అన్నారు.
గత ఏడాది నీటి నిర్వహణలో తీసుకున్న నిర్ణయాల ఫలితంగానే ప్రస్తుతం శ్రీశైలం జలాశయంలో తగినంత నీటి భద్రత లేకుండా పోయిందని ఆయన విమర్శించారు.

**రాయలసీమ ప్రయోజనాలపై ప్రభుత్వ వైఖరి మారాలి**
శ్రీశైలం జలాశయంలో నీటిని నిల్వ ఉంచడం, రాయలసీమ ప్రాజెక్టులకు నీటిని అందించడం, తాగునీటి భద్రతను కాపాడటం ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత కావాలని ఆయన అన్నారు.
శ్రీశైలం నుంచి విద్యుత్ ఉత్పత్తి ద్వారా విడుదలయ్యే నీటిని కూడా "సమిష్టిగా వినియోగించుకుంటాం" అనే ప్రభుత్వ వైఖరి, రాయలసీమ ప్రత్యేక అవసరాలు, నీటి హక్కులను విస్మరించే విధంగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.
"రాయలసీమ, వెనుకబడిన జిల్లాల పట్ల ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. శ్రీశైలం జలాశయంలో నీటి నిల్వలను కాపాడి, రాయలసీమ తాగునీరు మరియు ఆరుతడి పంటలకు నీటి భద్రత కల్పించాలి. రాయలసీమను ఎడారిగా మార్చే నిర్ణయాలకు స్వస్తి పలకాలి" అని ఆయన డిమాండ్ చేశారు.

**కె ఆర్ ఎం బి, సి డబ్ల్యు సి లో పరిష్కారం కాకపోతే కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలి**
కృష్ణా జలాల నిర్వహణపై కె ఆర్ ఎం బి, సి డబ్ల్యు సి సమావేశాల్లో స్పష్టమైన నిర్ణయం తీసుకోలేని పరిస్థితి ఉంటే, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వయంగా ఈ సమస్యను కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దృష్టికి తీసుకెళ్లి, శాశ్వత పరిష్కారం కోసం చొరవ చూపాలని బొజ్జా దశరథరామిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

## లోకాయుక్త జస్టిస్ టి. మల్లికార్జున రావుకు ఘన స్వాగతం

**మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి, ఎస్పీ విక్రాంత్ పాటిల్, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్**




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 27)**
రాష్ట్ర ప్రభుత్వ అతిథి గృహంలో ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త జస్టిస్ టి. మల్లికార్జున రావును జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా లోకాయుక్త జస్టిస్ టి. మల్లికార్జున రావుకు జిల్లా అధికారులు పూలమొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం అధికారులు ఆయనతో మర్యాదపూర్వకంగా మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com